RNI TELTEL/2024/89620

తెలంగాణ

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

GK MEDIA
Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 129 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | సోమవారం - 29 - జూన్ - 2026 | వెల రూ. 5 /-

ఒట్టేసి చెబుతున్నా..

మూసీ ప్రక్షాళన చేసి తీరుతా..

- సీఎం రేవంత్ రెడ్డి

- ఎవరు అడ్డుకున్నా మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం
- వచ్చే ఎన్నికల నాటికి ఎస్ఎల్‌బీసీ పూర్తి..
- నల్గొండకు కృష్ణా జలాలు
- 30 నెలల ప్రజా ప్రభుత్వ పాలనలో 70 వేల ఉద్యోగాల భర్తీ
- సీఎం రేవంత్ రెడ్డి

నేటి శుభోదయ, నల్గొండ :
ఎలాంటి ఆటంకాలు ఎదురైనా అధిగమించి, దేశానికే తల మానికంగా మూసీ నది ప్రక్షాళన పూర్తి చేసి తీరుతానని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా కనగల్ మార్కెట్ యార్డులో హ్యామ్ రోడ్ల నిర్మాణ పైలాన్ ఆవిష్కరించి, ఆపై నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ. 83 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో..
▸▸ 2

పీవీ నరసింహారావుకు కేటీఆర్ ఘన నివాళి

- గడ్డు కాలంలో దేశాన్ని సంక్షోభం నుండి కాపాడిన తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ : కేటీఆర్
- పీవీ శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం అత్యంత ఘనంగా నిర్వహించింది
- వెటర్నరీ యూనివర్సిటీ, నెక్లెస్ రోడ్‌కు పీవీ పేరు పెట్టి గౌరవించుకున్నాం
- పీవీ అజరామర కీర్తిని చాటిచెప్పేలా ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేశాం

నేటి శుభోదయ, నల్గొండ : భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళులర్పించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని సంక్షోభం నుండి గట్టెక్కించిన తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ అని కొనియాడారు. గత కేసీఆర్ ప్రభుత్వం పీవీ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిందని గుర్తుచేశారు. వెటర్నరీ యూనివర్సిటీకి, నెక్లెస్ రోడ్‌కు పీవీ పేరు పెట్టడంతో పాటు ఆయన ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేసి పీవీ కీర్తిని బీఆర్ఎస్ ప్రభుత్వం చాటిచెప్పిందని కేటీఆర్ పేర్కొన్నారు.

ముంబై మొహర్రం ఊరేగింపులో భారీ కుట్ర భగ్నం..

- 15,000 మందిని చంపేందుకు యత్నం!

- నిందితుడి నుంచి 14,900 విషపూరిత క్యాప్సూల్స్ స్వాధీనం
- 15,000 మందిని చంపాలన్నదే తన లక్ష్యమని నిందితుడి వాంగ్మూలం
- నొప్పి నివారణ మందులని చెప్పి ఎలుకల మందు పంపిణీ

▸▸ 2

గోదావరి ఇసుక దోపిడీపై బీఆర్ఎస్ ‘ఛలో గోదావరి’ హెచ్చరిక!

- మంత్రులు సీతక్క, పొంగులేటిల కోసమే ఇసుక అక్రమాలపై అధికారుల మౌనం : సతీష్ రెడ్డి
- ఆధారాలిచ్చి వారం దాటినా స్పందించని కలెక్టర్, ఆర్డీవోలు
- భూగర్భ జలాలు అడుగంటుతున్నా కాసుల కక్కుర్తితోనే తవ్వకాలు
- ఇసుక రవాణాను అడ్డుకుని, రహదారులను దిగ్బంధిస్తామని బీఆర్ఎస్ హెచ్చరిక

▸▸ 2

సీఎం పర్యటన వేళ ప్రొటోకాల్ వివాదం

- పత్రికా ప్రకటనల్లో మండలి చైర్మన్ గుత్తా ఫొటో లేకపోవడంపై ఆగ్రహం

- సీఎం పర్యటన అధికారిక ప్రకటనల్లో మండలి చైర్మన్ ఫొటో లేకపోవడంపై సుఖేందర్ రెడ్డి అసంతృప్తి.
- డీసీసీ అధ్యక్షుడికి ప్రొటోకాల్ భంగం.
- రాజగోపాల్ రెడ్డి అనుచరుడి ముందస్తు అరెస్ట్
- సీఎం పర్యటన వేళ ప్రొటోకాల్ వివాదాలు, అరెస్టులతో ఒక్కసారిగా వేడెక్కిన జిల్లా రాజకీయం.

▸▸ 2

కేయూలో పురుగుల ఉప్మా.. ?

- ఆందోళనలో విద్యార్థులు

▸▸ 2

హనుమకొండలో ఘోర రోడ్డు ప్రమాదం..
ఇంట్లోకి దూసుకెళ్లిన కారు, ఒకరి మృతి

వివరాలు 2 లో..

ఆ సినిమా టైటిల్ అర్థం ఏమిటో పవన్ కల్యాణ్ ను అడగండి
- కవిత

- ‘ఇడుపు కాయితం’ టైటిల్‌పై రాజుకున్న వివాదం
- అర్థం తెలియాలంటే పవన్‌ను అడగాలన్న కవిత
- తెలంగాణ యాసను రేవంత్ రెడ్డి కాపాడటం లేదని విమర్శ
- ఉప్పల్‌లో జూలై 2న భూపోరాటానికి పిలుపు
- తెలంగాణ అస్తిత్వంపై దాడి జరుగుతోందని ఆవేదన

నేటి శుభోదయ, హైదరాబాద్ : టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ‘ఇడుపు కాయితం’ అనే సినిమా టైటిల్‌పై జరుగుతున్న ప్రచారాన్ని ప్రస్తావిస్తూ, ఆ పదానికి అసలైన అర్థం తెలియాలంటే ఆంధ్రప్రదేశ్..
▸▸ 2

దోబూచులాడుతున్న నైరుతి రుతుపవనాలు

- స్తంభించిన నైరుతి రుతుపవనాలు.. దేశంలో వర్షాభావ పరిస్థితులు
- జూన్ 28 నాటికి దేశవ్యాప్తంగా 45 శాతం వర్షపాత లోటు నమోదు
- ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం.. రైతాంగంలో పెరుగుతున్న ఆందోళన
- తెలంగాణలో 32 శాతం లోటు.. ఏపీలో సాధారణ వర్షపాతం
- ఎల్‌నినో ప్రభావంతోనే రుతుపవనాలు బలహీనపడ్డాయని నిపుణుల అంచనా

▸▸ 2

ఒట్టేసి చెబుతున్నా.. మూసీ ప్రక్షాళన చేసి తీరుతా..
- సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎన్‌జీ కాలేజీ మైదానంలో జరిగిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూసీ కాలుష్యం వల్ల ఇబ్రహీంపట్నం, భువనగిరి, మునుగోడు, నల్గొండ ప్రజలు దారుణమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారని, ఎవరు అడ్డుకున్నా ఈ ప్రాంత ప్రజలకు కాలుష్య విముక్తి కల్పిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల నాటికి ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును నూటికి నూరు శాతం పూర్తి చేసి నల్గొండ నేలపై కృష్ణా జలాలను పారిస్తామని, డిండి ప్రాజెక్టుకు కూడా సహకరిస్తామని ప్రకటించారు. గత పదేండ్లలో జరిగిన వందేళ్ల విధ్వంసంపై అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్ధమన్న సీఎం.. తమ 30 నెలల ప్రజా ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలను ఈ సందర్భంగా వివరించారు. లక్షలాది కొత్త రేషన్ కార్డుల జారీ, 3.28 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ, రూ. 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేశామని గుర్తుచేశారు. రైతు సంక్షేమం కోసం రూ. 1.56 లక్షల కోట్లు ఖర్చు చేసి, 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుతో రికార్డు సృష్టించామని, ఎస్సీ వర్గీకరణకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు కులగణన చేపట్టామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 30 నెలల్లో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి యువత ఆత్మగౌరవాన్ని నిలబెట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఉచిత విద్యతో పాటు బ్రేక్‌ఫాస్ట్, లంచ్, స్నాక్స్ అందిస్తున్నామని, పిల్లల్లో నైపుణ్యాలను పెంచేందుకు స్కిల్స్ యూనివర్సిటీ, ఐటీఐలను ఏటీసీలుగా మార్చామని చెప్తూ, ఇవన్నీ ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

గోదావరి ఇసుక దోపిడీపై బీఆర్ఎస్
'ఛలో గోదావరి' హెచ్చరిక!

మొదటిపేజీ తరువాయి.. ములుగు జిల్లా గోదావరి నదిలో ఇసుక అక్రమ తవ్వకాలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని ఉధృతం చేస్తుందని రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి తెలిపారు. సీతమ్మ సాగర్ డీసిల్టింగ్ పేరుతో జరుగుతున్న అక్రమాలపై ఆధారాలతో కలెక్టర్, ఆర్డీవోలకు ఫిర్యాదు చేసి వారం రోజులైనా అధికారులు స్పందించ లేదని ఆరోపించారు. ఈ వ్యవహారంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలకంగా ఉన్నందునే అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.తవ్వకాల స్థలానికి వెళ్తే మంత్రుల గుట్టు రట్టవుతుందనే అధికారులు అటువైపు వెళ్లడం లేదన్నారు. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నా, పెద్దల అక్రమార్జన కోసమే అధికారులు మీనమేషాలు లెక్కిస్తూ కాసుల కక్కుర్తికి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు.వెంటనే గోదావరిలో ఇసుక తవ్వకాలు ఆపకపోతే 'ఛలో గోదావరి' కార్యక్రమం చేపడతామని సతీష్ రెడ్డి హెచ్చరించారు. రహదారులను దిగ్బంధించి ఇసుక రవాణాను అడ్డుకుంటామని, అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను సీజ్ చేస్తామన్నారు. మంత్రుల అక్రమార్జనను, వారికి సహకరిస్తున్న అధికారుల తీరును ప్రజల ముందు నిలబెడతామని స్పష్టం చేశారు.

ఆ సినిమా టైటిల్ అర్థం ఏమిటో పవన్ కల్యాణ్ ను అడగండి
- కవిత

మొదటిపేజీ తరువాయి..

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను అడగాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఉప్పల్‌లో తన పార్టీ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రియదర్శి, నాగదుర్గ ప్రధాన పాత్రల్లో తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'ఇడుపు కాయితం' సినిమా టైటిల్‌పై సోషల్ మీడియాలో కొద్ది రోజులుగా తీవ్ర దుమారం రేగుతోంది. ముఖ్యంగా కొందరు ఆంధ్ర నెటిజన్లు తెలంగాణ యాసను, ఈ పదాన్ని కించపరిచేలా ట్రోల్ చేస్తుండటం వివాదానికి దారితీసింది. ఈ నేపథ్యంలో కవిత స్పందిస్తూ, తెలంగాణ భాష, అస్తిత్వంపై దాడి జరుగుతున్నా కాంగ్రెస్, బీజేపీ, చివరికి సొంత పార్టీ బీఆర్ఎస్ కూడా మౌనంగా ఉండటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "రాష్ట్రంలో మరోసారి ఉద్యమకాలం నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. అప్పుడు మనల్ని, మన భాషను ఎలా అయితే అవాకులు చెవాకులు పేలారో, ఇప్పుడు మళ్లీ అదే తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మనమందరం ఈ విషయాన్ని గమనించుకోవాలి. నిన్నగాక మొన్న 'ఇడుపు కాయితం' అనే పేరుతో ఒక సినిమా వచ్చింది. ఈ పేరు అర్థం కావడం లేదంటూ కొందరు దానిపై ట్రోలింగ్ చేస్తున్నారు. తెలంగాణ యాసను అవమానించడమే దీని వెనుక ఉన్న ఉద్దేశం. నేను ఒకటే సూటిగా అడుగుతున్నా... 'ఇడుపు కాయితం' అంటే అర్థం తెలియకపోతే, వెళ్లి సినిమా నటుడు పవన్ కళ్యాణ్‌ను అడగండి. ఆయనకు ఆ పదం అర్థం బాగా తెలుసు, కచ్చితంగా వివరిస్తారు. మా భాషను, యాసను అవహేళన చేసినందుకే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. ఇంకోసారి ఇటువంటి వెకిలి ప్రయత్నాలు చేయకండి. ఒకరి భాషను ఒకరం, ఒకరి సంస్కృతిని ఒకరం గౌరవించుకుందాం. అందరం కలిసే ఉందాం. కానీ, తెలంగాణను అవమానిస్తాం, మా భాషను కించపరుస్తాం అంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. ఈరోజు తెలంగాణ భాషను ఇంతగా కించపరుస్తున్నా కాంగ్రెస్ పార్టీ నోరు మెదపదు. ఎందుకంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేదు. ఇక బీజేపీ సంగతి సరేసరి. దేశంలోని సమస్యలు తప్ప, తెలంగాణ గురించి వారికి పట్టదు. బీఆర్ఎస్ పార్టీ కూడా మాట్లాడదు. ఎందుకంటే, అందులో ఓ గుంటనక్క ఉంది. ఆయన వ్యాపారాలన్నీ ఇప్పటికీ ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారితోనే ముడిపడి ఉన్నాయి" అని ఆరోపించారు.

ముంబై మొహర్రం ఊరేగింపులో భారీ కుట్ర భగ్నం..
- 15,000 మందిని చంపేందుకు యత్నం!

మొదటిపేజీ తరువాయి..

ముంబై మహానగరంలో జరగాల్సిన ఓ పెను విషాదాన్ని పోలీసులు తమ అప్రమత్తతతో నివారించారు. మొహర్రం ఊరేగింపును లక్ష్యంగా చేసుకుని, వేలాది మంది ప్రాణాలు తీసేందుకు పన్నిన భారీ కుట్రను భగ్నం చేశారు. నొప్పి నివారణ (పెయిన్ కిల్లర్) మాత్రల నెపంతో ఎలుకల మందు నింపిన క్యాప్సూల్స్‌ను పంపిణీ చేస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి, దాదాపు 15,000 విషపు క్యాప్సూల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన ముంబైలో తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, శుక్రవారం రాత్రి ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో మొహర్రం ఊరేగింపు ప్రశాంతంగా సాగుతోంది. ఈ క్రమంలో పుణెకు చెందిన ఫయాజ్ ప్రేమ్‌జీ (39) అనే పెయింట్ వ్యాపారి, ఊరేగింపులో పాల్గొంటున్న వారికి కొన్ని క్యాప్సూల్స్ పంపిణీ చేయడం ప్రారంభించాడు. అవి నొప్పి నివారణ మందులని నమ్మబలికాడు. అయితే, అతని ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా దిగ్భ్రాంతికరమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు పంపిణీ చేస్తున్నవి సాధారణ మాత్రలు కావని, వాటిలో జింక్ ఫాస్ఫైడ్ అనే తీవ్రమైన విషపూరిత ఎలుకల మందు నింపి ఉందని గుర్తించారు. అతని వద్ద నుంచి సుమారు 14,900 విష పూరిత క్యాప్సూల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తన క్రూరమైన పథకాన్ని అంగీకరించాడు. "నేను కనీసం 15,000 మందిని చంపాలనుకున్నాను" అని చెప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ దారుణం కోసం నిందితుడు గత 15 రోజులుగా ముంబైలోనే ఉంటూ పథక రచన చేసినట్లు తేలింది. ఆన్‌లైన్ ద్వారా 50 కిలోల జింక్ ఫాస్ఫైడ్, 30,000 ఖాళీ క్యాప్సూల్స్‌ను కొనుగోలు చేసి, వాటిలో విషాన్ని నింపినట్లు గుర్తించారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో, నిందితుడు ఇచ్చిన క్యాప్సూల్ తీసుకున్న సల్మాన్ అనే వ్యక్తి వాంతులు, కడుపు నొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఈ ఘటనకు, నిందితుడికి మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తించి అతడిని అరెస్ట్ చేశారు. పోలీసుల సత్వర స్పందనతో భారీ ప్రాణనష్టం తప్పిందని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సెంట్రల్ జోన్-I) జయంత్ మీనా తెలిపారు. ఈ ఘటనలో స్వల్ప అస్వస్థతకు గురైన మరికొందరికి చికిత్స అందించగా, ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందని చెప్పారు. బైకుల్లా పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడికి ఏవైనా ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయా, అతని విదేశీ ప్రయాణాల వివరాలు, ఈ కుట్ర వెనుక ఇంకెవరైనా ఉన్నారా అనే కోణంలో లోతుగా విచారణ జరుపుతున్నారు. మొహర్రం ఊరేగింపుల సందర్భంగా భారీ జనసందోహం ఉంటుందన్న ఉద్దేశంతోనే నిందితుడు ఈ దాడికి ప్రణాళిక రచించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనతో నగరంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

సీఎం పర్యటన వేళ ప్రోటోకాల్ వివాదం

మొదటిపేజీ తరువాయి.. నల్లగొండ జిల్లాలో సీఎం పర్యటన, హ్యామ్ రోడ్ల శంకుస్థాపన ప్రకటనల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఫొటో లేకపోవడం వివాదాస్పదమైంది. దీనిపై ఆయన అధికారులకు నోటీసులు ఇచ్చే యోచనలో ఉన్నారు. మరోవైపు, ప్రొటోకాల్ జాబితా, ఫ్లెక్సీల్లో డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలష్ పేరు, ఫొటోలు లేకపోవడాన్ని బీసీ నేతలు తీవ్రంగా ఖండిస్తూ, బలహీనవర్గాల నేతను అవమానిస్తున్నారని ఆరోపించారు. కాగా, సీఎం సభలో మంత్రి పదవి అంశంపై నిరసన తెలిపే అవకాశముందనే అనుమానంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరుడిని పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం కలకలం రేపింది. ఈ వరుస పరిణామాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

కేయూలో పురుగుల ఉప్మా.. ?
- ఆందోళనలో విద్యార్థులు

మొదటిపేజీ తరువాయి.. కాకతీయ యూనివర్సిటీ (కేయూ) హాస్టల్ మెస్‌లో ఆదివారం ఉదయం అందించిన ఉప్మాలో పురుగులు కనిపించడం తీవ్ర కలకలం రేపింది. అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతూ విద్యార్థులు ఆందోళనకు దిగారు. హాస్టల్‌లో గతంలోనూ భోజనంలో పురుగులు, ఇనుప మేకులు వచ్చాయని, నిరంతరం ఉడికీఉడకని అన్నం, నీళ్లచారు పెడుతున్నారని విద్యార్థులు ఆరోపించారు. మెస్ నాణ్యతపై హాస్టల్ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్లకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ ఘటనలు పునరావృతమవుతున్నాయని మండిపడ్డారు. దీనికితోడు మెస్‌లో నాన్ బార్డర్స్‌కు కూడా భోజనం అందించడం వల్ల తమకు సరిపడా ఆహారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మెస్ నిర్వహణను మార్చి, పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

దేశంలో దోబూచులాడుతున్న నైరుతి రుతుపవనాలు

మొదటిపేజీ తరువాయి..

నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించినప్పటికీ, పూర్తి స్థాయిలో వర్షపాతం నమోదు కావడంలేదు. కొన్నిరోజులు చురుగ్గా ఉంటే, మరికొన్ని రోజులు నిలిచిపోయే పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు పూర్తిగా స్తంభించిపోయాయి. దీంతో దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జూన్ 28 నాటికి దేశంలో 45 శాతం వర్షపాత లోటు నమోదైంది. ఇది ఖరీఫ్ సాగుపై తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. జలాశయాల్లో నీటి మట్టాలు పడిపోవడం, వేడి కారణంగా విద్యుత్ వినియోగం పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. జూన్ 4 నుంచి 28 వరకు దేశవ్యాప్తంగా సాధారణంగా 141.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 77.1 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే కురిసింది. వారం క్రితం 40 శాతంగా ఉన్న లోటు ఇప్పుడు 45 శాతానికి చేరడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ఉపగ్రహ చిత్రాల ప్రకారం, మధ్య, పశ్చిమ, వాయవ్య భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఆకాశం మేఘరహితంగా ఉంది. కేవలం ఈశాన్య రాష్ట్రాలు, ద్వీపకల్పంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా గుజరాత్‌లో 86 శాతం, మహారాష్ట్రలో 60 శాతం వర్షపాత లోటుతో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. మధ్యప్రదేశ్ (42 శాతం), ఉత్తరప్రదేశ్ (59 శాతం), బీహార్ (52 శాతం), ఒడిశా (53 శాతం), కర్ణాటక (47 శాతం) రాష్ట్రాల్లోనూ తీవ్ర వర్షాభావం నెలకొంది. తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే, తెలంగాణలో 32 శాతం లోటు నమోదు కాగా, ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి మెరుగ్గా ఉండి సాధారణ వర్షపాతం నమోదైనట్లు నివేదికలు చెబుతున్నాయి. వాతావరణ నిపుణుల ప్రకారం, ఇది 'బ్రేక్-లైక్ ఫేజ్' అని, తేమతో కూడిన గాలులు బంగాళాఖాతం, ఈశాన్య రాష్ట్రాలకే పరిమితమై దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించడం లేదని చెబుతున్నారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాలు బలహీనంగా ఉంటాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ముందుగానే అంచనా వేసింది. రాబోయే రోజుల్లో రుతుపవనాలు పుంజుకోవడం ఖరీఫ్ పంటలకు అత్యంత కీలకం. దేశంలోని మెజారిటీ ప్రాంతాలు రుతుపవనాల క్రియాశీలత కోసం ఆశగా ఎదురుచూస్తున్నాయి.

హనుమకొండలో ఘోర రోడ్డు ప్రమాదం..
- ఇంట్లోకి దూసుకెళ్లిన కారు, ఒకరి మృతి

మొదటిపేజీ తరువాయి..

నేటి శుభోదయ, హనుమకొండ : హనుమకొండ జిల్లాలో ఈ రోజు ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామం సమీపంలో వేగంగా వెళ్తున్న ఒక కారు అదుపుతప్పి తొలుత డివైడర్‌ను ఢీకొట్టి, అనంతరం రోడ్డు పక్కనే ఉన్న ఒక ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడిని కరీంనగర్ జిల్లా లక్ష్మీపూర్‌కు చెందిన కళ్లెం శ్రీనివాస్‌గా గుర్తించారు. ఉప్పల్ గ్రామంలో తన స్నేహితుడిని దింపి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండ గా ఈ ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ దుర్ఘటనతో ఉప్పల్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

శ్రీవారి సేవలో అనంత్ అంబానీ.. టీటీడీకి రూ.27.5 కోట్ల భారీ విరాళం

నేటి శుభోదయ, తిరుమల : ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ నేడు తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన టీటీడీకి భారీ విరాళం ప్రకటించారు. తిరుమల ఘాట్ రోడ్లలో పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా రూ.27.5 కోట్ల వ్యయంతో 25 ఎలక్ట్రిక్ బస్సులను విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంత్ అంబానీ, శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్న అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ

పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ అధికారులు శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులతో సమావేశమైన అనంత్ అంబానీ, తిరుమలలో జరుగుతున్న సేవా కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీలోనే ఆయన భారీ విరాళంపై ప్రకటన చేశారు. కేవలం ఎలక్ట్రిక్ బస్సులను అందించడమే కాకుండా వాటి నిర్వహణకు అవసరమైన ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కూడా నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఈ బస్సులను నడిపే డ్రైవర్ల జీతభత్యాలను సైతం పూర్తిగా రిలయన్స్ సంస్థే భరిస్తుందని స్పష్టం చేశారు. అనంత్ అంబానీ తీసుకున్న ఈ నిర్ణయంపై టీటీడీ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం' ఘనంగా ప్రారంభమైన పల్స్ పోలియో కార్యక్రమం

నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ : దేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం లో అత్యంత విజయ వంతంగా ప్రారంభమైంది.సిరికొండ మండలంలోని చిన్నవాల్గోట్, పెద్దవా ల్గోట్, పోత్నూర్, రామడుగు,న్యావనంది, సిరికొండ, కొండాపూర్, రావుట్ల, హన్స్సింనగర్, గడ్కోల్ గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్నిఅన్ని గ్రామాల్లో ఏ ఎన్ ఎమ్ లతో కలిసి గ్రామ సర్పంచ్ లు ఘనంగా నిర్వ హించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తూ తల్లిదండ్రు లకు అవగాహన కల్పించారు. "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదంతో ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ లు తెలిపారు ఐదేళ్ల లోపు పిల్లలందరికీ విధిగా పోలియో చుక్కలు వేయించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సర్పంచ్ లు పిలుపుని చ్చారు.ఈ రోజు ఉదయం స్థానిక పోలియో కేంద్రల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల ఏ ఎన్ ఎమ్ లు సర్పంచ్ లు మాట్లాడుతూ... ఐదేళ్ల లోపు వయసున్న ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం తల్లిదం డ్రుల బాధ్యత. గతంలో పోలియో మహమ్మారి వల్ల ఎంతోమంది పిల్లలు వికలాంగులుగా మారారని, ఈ చుక్కల మందు వారి భవిష్యత్తుకు రక్షణ కవచమని పేర్కొన్నారు.మన గ్రామీణ ప్రాంతంలో ఒక్క బేబీ కూడా మిగి లిపోకుండా 100% లక్ష్యాన్ని చేరుకోవాలని వైద్యారోగ్య శాఖ సిబ్బందిని సర్పంచ్ లు కోరారు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇటుక బట్టీలు, వలస కార్మికులు ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక మొబైల్ టీమ్స్ ద్వారా చుక్కల

మందు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోసం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారు.ఈ రోజు కేంద్రాలకు రాలేకపోయిన పిల్లలను గుర్తించి, రేపు, ఎల్లుండి (రాబోయే రెండు రోజులు) సిబ్బంది నేరుగా ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో తల్లులు తమ పిల్లలతో పాల్గొన్నారు.

సిరికొండ పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల & కళాశాల లో స్పాట్ అడ్మిషన్లు

నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ :
సిరికొండ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో ఈ విద్యా సంవత్సరానికి (2026–2027) ఖాళీగా ఉన్న సీట్లకు ఈ నెల 29,మరియు 30 వ తేదీలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ జి. రాజేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరో తరగతి నుండి ఇంటర్ వరకు మిగిలిన సీట్లకు ఆసక్తి గల విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలతో పాఠశాలకు హాజరై అడ్మిషన్ తీసుకోవ లన్నారు. మండలం లో గల ఏకైక పీఎం శ్రీ పాఠశాల ఆదర్శ పాఠశాలే అని తెలిపారు.ఐదు ఎకరాల సువిశాల ప్రాంగణం లో,పీఎం శ్రీ ప్రత్యేక తరగ తులు,పూర్తి ఆంగ్ల మధ్యమం లో, విశాలమైన తరగతి గదుల తో, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి ప్రత్యేక తరగతులు మరియు డిజిటల్ బోర్డు లు మరియు ట్యాబు ల ద్వారా విద్యా బోధన ఆదర్శ పాఠశాల ప్రత్యేకతలు అని తెలిపారు,విశాలమైన క్రీడా మైదానం,టేబుల్ టెన్నిస్ లాంటి ఇండోర్ గేమ్స్ లో ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు.ఆధునిక వసతులతో కూడిన సైన్స్,కంప్యూటర్ ల్యాబ్, అటల్ టింకేరింగ్ ల్యాబ్ లు ఉన్నాయని,9 వ తరగతి నుండే వృత్తి విద్యా కోర్సు లలో (వ్యవసాయం, కంప్యూటర్) ప్రత్యేక శిక్షణ కలదు అని,అడ్మి షన్ పొందిన విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్

బుక్స్, రెండు యూనిఫామ్ లు, 21 వస్తువులతో కూడిన విద్యా కిట్టు, సానిటరీ నాప్కిన్లు, పిల్లలకు అందజేయబడును ఉదయం రాగి జావా, మధ్యాహ్నం రెండు కూరలతో కూడిన నాణ్యమైన మధ్యాహ్నభోజనం, 10 వ తరగతి విద్యా ర్థులకు ప్రత్యేక తరగతుల సమయంలో ప్రత్యేక స్నాక్స్ అందజేయబడును,పై వసతులతో పాటు పూర్తి ఆంగ్ల మధ్యమంలో నాణ్యమైన విద్యను ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో అందజేయబడును కాబట్టి ఈ అవకాశాన్ని విద్యార్థులు, తల్లి తండ్రులు ఉపయోగించుకోవాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

గ్రామాలలో కుక్కల స్వైర విహారం

తలకొండపల్లి, నేటి శుభోదయ :
వాడవాడల్లా కుక్కలు గుంపులుగా తిరుగుతూ జనాన్ని భయపెడుతు న్నాయి.దీంతో రోడ్లపై తిరగాలంటేనే ప్రజలు, ప్రయాణికులు జంతుకు తున్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో కుక్కల బెడద నెల కొన్నది. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో 32 గ్రామాలలో రోడ్డుపై నిత్యం కుక్కలు గుంపులు గుంపులుగా ఉండి వాహనాల రాకపోకలకు, ప్రజలకు ఇబ్బందిగా మారింది. గ్రామాలకు సమీపంలో పౌల్ట్రీ ఫామ్స్, మటన్ షాపులు, చికెన్ దుకాణాలతోపాటు ఫంక్షన్ హాల్ ఉండడంతో కుక్కల బెడదా మరింత తీవ్రంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. గతంలో కుక్కలు కాటు వేసి హాస్పిటల్ పాలైన ఘటనలు అనేకం ఉన్నాయి. మండలంలోని మొత్తం 32 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రతి గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. ముఖ్యంగా తలకొండపల్లి, చంద్రధన, వెల్జాల్,అంతారం, జూలపల్లి, వెంకటాపూర్, గ్రామాలలో వీధి కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. చిన్నపిల్లలు రోడ్లపైకి రావాలంటే జంకుతున్నారు.కు క్కల సంతానోత్పత్తిని నియంత్రించడానికి పశుసంవర్ధక శాఖ ద్వారా 'ఎనిమల్ బర్త్ కంట్రోల్' (ABC) ఆపరేషన్లు చేయించాలి.అలాగే రేబీస్ వ్యాధి రాకుండా యాంటీ–రేబిస్ టీకాలు వేయించాలని,గ్రామాల్లో వీధి కుక్కల బెడద అనేది చిన్న పిల్లల, వృద్ధుల భద్రతకు,ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారుతోంది.ముఖ్యంగా పారిశుద్ధ్య సమస్యలు, మాంసాహార

వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పారవేయడం వల్ల వీటి సంఖ్య విపరీ తంగా పెరుగుతోంది. ఇవి గుంపులుగా సంచరిస్తూ దాడులకు పాల్పడు తున్నాయి. నూతన సర్పంచ్ లు ఆయా గ్రామాలలో విధి కుక్కల బెడద తొలగించేందుకు పంచాయతీలలో తీర్మానం చేస్తే,వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించా లని, ప్రజలు,ప్రయాణికులు కోరుతున్నారు.

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి
- జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 28, (నేటి శుభోదయ) : ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా పాల్వంచ మండలం ఇందిరా నగర్ కాలనీలోని ప్రాథమి క ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ)లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐదే ళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్, జిల్లాలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వ హించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులకు

ఈ నెల 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లే ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయిస్తామని తెలిపారు.ప్రయాణాల్లో ఉన్న కుటుంబాలు బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఇటుక బట్టీలు, వ్యవసాయ పనులు, నిర్మాణ ప్రదేశాలు, ఇతర పని ప్రదేశాల్లో ఉన్న చిన్నారులకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు

తెలిపారు.పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రావూట్ల లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ : నిజామాబాదు జిల్లా సిరికొండ మండలం లోని రావుట్ల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రెండు లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ యువజన నాయకుడు బి. రమేష్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. వీరమల్లు విజయ 60000, బాజిరెడ్డి ప్రవీణ్ 60000, జంగిటి బాబాయి 42000, జంగిటి సుమన్య 19000 తక్కాయి స్వరూప 17000 గల చెక్కులను అందజేయడం జరిగింది. లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి కి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సిరికొండలో ముగిసిన పల్స్ పోలియో
- చిన్నారులకు చుక్కల మందు పంపిణీ

నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ : మండల కేంద్రంలో ఆదివారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. ఏఎన్ఎం (ANM) స్వరూప నేతృత్వంలో సిబ్బంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొట్టల దీపక్ పాల్గొని, తన పిల్లలు కన్నిన్, యువికలకు పోలియో చుక్కలు వేయించారు. అనంతరం మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మొట్టల రాము మాట్లాడుతూ.. తల్లిదండ్రులందరూ బాధ్యతగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హెల్త్ వర్కర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గడ్కోల్ గ్రామ నూతన గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ : సిరికొండ మండలం గడ్కోల్ గ్రామ నూతన గ్రామ అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ నూతన చైర్మన్గా కామారెడ్డి సంతోష్, వైస్ చైర్మన్గా గొల్ల రాములు, క్యాషియర్గా మచ్చర్ల భూషణ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సర్పంచ్ పోషన్న విజయ్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో అందరికి అందుబాటులో ఉంటు గ్రామ అభివృద్ధి కొరకు కలిసి కట్టుగా పని చేస్తామని చెప్పారు ఈ సందర్భంగా నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ఆలంపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ
- పాల్గొన్న లంక లక్ష్మీకాంత్ రెడ్డి

వికారాబాద్, నేటి శుభోదయ : వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ లంక లక్ష్మీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్, సయ్యద్ సల్మాన్ పాల్గొన్నారు.పోలియో నిర్మూలనలో ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పోలియో కార్యక్రమాలకు తీసుకువచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రైతు ఆశీర్వాద బహిరంగ సభను జయప్రదం చేయండి

- బొబ్బిళ్ళపాటి బాబురావు

మధిర,నేటి శుభోదయ : ఈనెల 30వ తేదీన చింతకాని మండలం మత్కేపల్లి గ్రామంలో జరగనున్న రైతు ఆశీర్వాద భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు పిలుపునిచ్చారు ఆదివారం ఒక ప్రకటన లో ఆయన మాట్లాడుతూ,తొలిసారిగా మధిర నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాల్గొనే ఈ బహిరంగ సభ లో స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యఅతిథిగా హాజరైన ఈ బహిరంగ సభ ద్వారా రైతాంగ సంక్షేమం కోసం 9000 కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అదే వేదిక ద్వారా మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రకటించే సందర్భంలో మండలం లో రైతులు, మహిళలు, యువత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

భద్రాచలంలో 1.300 కిలోల గంజాయి పట్టివేత.. ఇద్దరి అరెస్ట్

- ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లు, నగదు స్వాధీనం

భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ : భద్రాచలం సమీపంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన వాహన తనిఖీల్లో 1.300 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమి రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ సి.హెచ్. శ్రీహరి రావు ఆధ్వర్యంలో సిబ్బంది కూనవరం–భద్రాచలం ప్రధాన రహదారిలోని ఇసుక రీచ్ వద్ద ఆదివారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న యమహా ఆర్15 (ఏపీ 39 బీఈ 0705) ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా 1.300 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది.ఈ కేసులో బలరామ్ లామా (రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా), సుదీప్ కేసీ (ఉప్పల్, రంగారెడ్డి జిల్లా)లను అరెస్టు చేశారు. నిందితులు ఒడిశా నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గంజాయిని తరలిస్తుండగా పట్టుబడినట్లు అధికారులు తెలిపారు.నిందితుల వద్ద నుంచి 1.300 కిలోల గంజాయి, యమహా ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లు, రూ.4,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.1.70 లక్షలుగా అధికారులు అంచనా వేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు.ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుళ్లు పి. రాజు, వెంకన్న, ప్రసన్నకుమార్, తిరుపతి, ఉపేందర్ పాల్గొన్నారు.మత్తు పదార్థాలు, గంజాయి అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు టోల్‌ఫ్రీ నంబర్ 1800-425-2523కు సమాచారం అందించాలని, సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

చిన్నారుల బంగారు భవిష్యత్తు కోసం రెండు పోలియో చుక్కలు

- ఏఎంసీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్

వికారాబాద్, నేటి శుభోదయ : వికారాబాద్‌లో జాతీయ పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) కార్యాలయంలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని తెలిపారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని పేర్కొన్నారు.పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బాధ్యతగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి సహకారంతోనే సాధ్యమవుతుందని, ఈ మహత్తర లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

గ్రామ పంచాయతీ సిపిఐఎం ఫ్లోర్ లీడర్ గా బండారు శరత్ బాబు..!

భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :

భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సిపిఐఎం పక్ష నేతగా బండారు శరత్ బాబుని నియమిస్తున్నామని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ప్రకటించారు. ఆదివారం స్థానిక చందర్రావు భవనంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏజె రమేష్ ఈ ప్రకటన చేశారు. గత డిసెంబర్ నెలలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో నాలుగో వార్డ్ నుండి పోటీలో దిగిన బండారు శరత్ బాబు సమీప కాంగ్రెస్ అభ్యర్థి పై అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికలలో సైతం నాలుగో వార్డ్ నుండి బండారు శరత్ బాబు గెలుపొందిన విషయం తెలిసిందే. రెండోసారి పాలకవర్గ సభ్యుడిగా గెలుపొందిన శరత్ బాబుని సిపిఐ ఎం గ్రామపంచాయతీ పక్ష నేతగా ఎన్నుకున్నారు. భద్రాచలం డివిజన్ ఉద్యమ నిర్మాతలలో ఒకరైన బండారు చందర్రావు ద్వితీయ కుమారుడైన బండారు శరత్ బాబు విద్యార్థి దశనుండే

ఎస్ఎఫ్ఐ సంఘంలో క్రియాశీలకంగా పనిచేసే వివిధ బాధ్యతలను నిర్వర్తించారు. అనంతరం యువజన సంఘం కార్మిక సంఘం ప్రధాన బాధ్యతలను చేపట్టిన శరత్ బాబు అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. 2006లో జరిగిన పోలవరం వ్యతిరేక పోరాటంలో 20 రోజులపాటు జైలు జీవితాన్ని గడిపిన బండారు శరత్ బాబు అనేక ప్రజా పోరాటాల కేసులను నేటికీ ఎదుర్కొంటున్నారు. సిపిఐఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యుడిగా భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడిగా బండారు శరత్ బాబు కొనసాగుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..!

బండారు శరత్ బాబు సిపిఐఎం గ్రామపంచాయతీ ఫ్లోర్ లీడర్

2013 నుండి 2018 వరకు నాలుగో వార్డ్ పాలకవర్గ సభ్యుడిగా అనేక రకాల ప్రజా సమస్య పరిష్కారానికి కృషి చేశాము. పార్టీ నిర్ణయంతో 2025 డిసెంబర్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో రెండోసారి పోటీ చేసి గెలుపొందడం జరిగింది. పార్టీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రజలకు పాలకవర్గానికి మధ్య వారిదిగా వ్యవహరిస్తాను. ప్రజా సమస్యలను పాలకవర్గములో లేవనెత్తి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గ సమావేశంలో కృషి చేస్తాను.

12వ వార్డులో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కౌన్సిలర్

సంగారెడ్డి, నేటి శుభోదయ : సదాశివపేట మున్సిపాలిటీ 12వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అంగన్వాడీ పాతకేరి–1 కేంద్రంలో ఆశా వర్కర్ కరదాస్ లావణ్యలత ఆధ్వర్యంలో, 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత నేతృత్వంలో 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.ఈ సందర్భంగా ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు సహకరించాలని కౌన్సిలర్ పులిమామిడి మమత పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సువర్ణ, శివలీల, జయమ్మ, నర్సింలు పాల్గొన్నారు. అలాగే చిన్నారులు అశ్విత్, అక్షయ, గురు, లక్కీ, శివ, అంకుష్ తదితరులు పోలియో చుక్కలు వేయించుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి, నేటి శుభోదయ :

సదాశివపేట పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి లో గొల్లగూడెం గ్రామంలోని పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు పల్స్ పోలియో తప్పని సరి అన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడటం సమాజం మొత్తానికి బాధ్యత అని అన్నారు.ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామంలోని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి అర్హులైన చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో BRS పార్టీ పట్టణ మండల అధ్యక్షులు చీల మలన్న,పెద్దగొల్ల ఆంజనేయులు నజీర్, అక్బర్ హుస్సేన్, లతీఫ్, మల్లేశం , గొల్లగూడెం సర్పంచ్ సర్పంచ్.శ్రీ. మునిగే సుజాత నవీన్ కుమార్ ఉపసర్పంచ్. కొల్కూరి అశోక్ కుమార్. వార్డ్ మెంబెర్స్. M. శోభ గోపాల్. సంగీత కళ్యాణ్. అనిత అశోక్. సర్వేశం.BRS పార్టీ గ్రామ అధ్యక్షులు మరియు నర్సిములు. మల్లేష్ నరేష్ అశోక్ సురేష్ భాను శంకరయ్య , వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో ఓపెన్ డ్రైన్ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శంకుస్థాపన

సంగారెడ్డి, నేటి శుభోదయ :

కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో MGNRGS కింద రూ. 8 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఓపెన్ డ్రైన్ నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కి గ్రామ సర్పంచ్ సతీష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మం జూరు చేసి పనులు ప్రారంభించడంపై గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడు తూ... ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తానని, అధికార – ప్రతిపక్ష భేదం లేకుం డా నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి

ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న నిరెడి బిక్షపతి నివాసం వెళ్లి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు.. చెల్లగోపులారంలో పోలి యో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సతీష్, మండల పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్, ఉప సర్పంచ్ మల్లేశం, మాజీ ఎంపీటీసీ మోహన్ గౌడ్, సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, డాకూరి శేఖర్, మన్సూర్, సర్పంచ్ రామ్ చందర్, మోహన్, కృష్ణ, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ ఎంపీటీసీ అనంత రాములు గౌడ్, వార్డు మెంబర్ శివయ్య, రాజు, మాజీ ఎంపీటీసీ రామదాసు, శ్రీను, విష్ణు, శివరాములు, శ్రీకాంత్ రెడ్డి, మహేనుబ్, మహమ్మద్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

షాద్నగర్, నేటి శుభోదయ :
షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆదివారం తన స్వగృహంలో నియోజకవర్గ స్థాయి గిరిజన నాయకులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఫరూక్‌నగర్, కొత్తూరు, కొందుర్గు, నందిగామ, చౌదరిగూడ, కేశంపేట మండలాలకు చెందిన గిరిజన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై తమ గ్రామాలు, తాండాల అభివృద్ధి అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలుగా గిరిజన సమాజంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని తెలిపారు. రాజకీయంగా తన ఎదుగుదలలో గిరిజన సోదరుల పాత్ర ఎంతో కీలకమని, వారి ఆశీస్సులు, సహకారంతోనే తాను ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసే అవకాశం పొందానని పేర్కొన్నారు.గత పదేళ్లలో అనేక గిరిజన తాండాలు అభివృద్ధికి దూరంగా ఉండిపోయాయని, ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసినప్పటికీ తగిన నిధులు, మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తాండాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయడంతో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యాలు, కమ్యూనిటీ భవనాలు, రామజతి భవనాల నిర్మాణం, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి పనులు వేగంగా చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి తండాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.గిరిజన యువతకు విద్య, ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, విద్యార్థులకు హాస్టళ్లు, స్కాలర్‌షిప్‌లు, కోచింగ్ సదుపాయాలు, రైతులకు వ్యవసాయ సహాయం, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉందని పేర్కొన్నారు.“నా రాజకీయ ప్రయాణంలో కష్టసుఖాల్లో నాతో పాటు నడిచిన గిరిజన సోదరుల కోసం నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. మీ తాండాల అభివృద్ధి నా బాధ్యత. ఎక్కడ ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి. ప్రభుత్వ సహకారంతో వాటిని పరిష్కరిస్తాను” అని ఎమ్మెల్యే శంకర్ హామీ ఇచ్చారు.సమావేశం అనంతరం గిరిజన నాయకులతో ఎమ్మెల్యే ఆత్మీయంగా ముచ్చటించారు. వారి కుటుంబ పరిస్థితులు, తాండాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి తండాకు సమాన అభివృద్ధి అందేలా కృషి చేస్తానని మరోసారి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రఘునాయక్, మంగులాల్ నాయక్, చందు నాయక్, రాజు నాయక్, నెహ్రూ నాయక్‌తో పాటు వివిధ మండలాలకు చెందిన గిరిజన నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రెండు పోలియో చుక్కలు పూర్తి రక్షణ

- పోలియో అంతం.. మన లక్ష్యం! మన సహకారం.. మన భద్రత!

తలకొండపల్లి, నేటి శుభోదయ : తలకొండపల్లి మండలంలోని 32 గ్రామపంచాయతీలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఫల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి గ్రామంలో సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, డాక్టర్లు, ఆశాలు, నాయకులు ఆదివారం చిన్నారులకు ఫల్స్ పోలియో చుక్కలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు ఉన్న బాల బాలికలందరూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని సూచించారు. పోలియో లాంటి ప్రమాదకర వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించేందుకు ఈ కార్యక్ర మం ఎంతో కీలకమన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిస్టర్లు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆశ వర్కర్, గ్రామ నాయకులు, మహిళలు, యువకులు, మహిళలు తదితరులు ఉన్నారు.

పోలియో రహిత సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేద్దాం

- పెంజర్ల గ్రామ 2వ వార్డు సభ్యులు కాటం రమాదేవి శేఖర్

షాద్ నగర్, నేటి శుభోదయ : పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని 2వ వార్డు సభ్యులు రమాదేవి శేఖర్ పిలుపునిచ్చారు పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి అనంతరం వార్డు సభ్యులు రమాదేవి శేఖర్ మాట్లాడుతూ ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారుపోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని ఆమె అన్నారు ఒక చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా చూసుకోవడం ప్రతి కుటుంబం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు ఆరోగ్యవంతమైన భావితరాల కోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలియో రహిత భారత నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని రమాదేవి శేఖర్ విజ్ఞప్తి చేశారు గ్రామ ప్రజలు,ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ సిబ్బంది, వైద్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకించాలి

- సిపిఐ(ఎం) జిల్లా రాజకీయ అకడమిక్ సెల్ కన్వీనర్ బండారు రమేష్, అకడమిక్ సెల్ బాధ్యులు బోడపట్ల రవీందర్

ఏన్కూర్, నేటి శుభోదయ : మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకించాలని, భారత రాజ్యాంగ స్ఫూర్తిని, లౌకిక, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు ప్రజలు సంఘటితంగా పోరాడాలని సిపిఐ(ఎం) జిల్లా రాజకీయ అకడమిక్ సెల్ కన్వీనర్ బండారు రమేష్, జిల్లా అకాడమిక్ సెల్ బాధ్యులు బోడపట్ల రవీందర్ అన్నారు. సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్కూర్ మండలం తిమ్మారావుపేట గ్రామంలోని మోతుకూరి గార్డెన్స్ లో నిర్వహిస్తున్న రెండవ రోజు రాజకీయ శిక్షణా తరగతుల్లో ఆదివారం ఉదయం "మతోన్మాదం– ప్రతిఘటన" అంశాన్ని బోడపట్ల రవీందర్, మధ్యాహ్నం "ద్రవ్య పెట్టుబడి – సామ్రాజ్యవాదం" అంశాన్ని బండారు రమేష్ బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశంలో కార్పొరేట్ సంస్థలు తమ లాభాల కోసం మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, మోడీ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నాడని విమర్శించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, వ్యవసాయ సంక్షోభం, కార్మికుల సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు మత రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలు, మతోన్మాద శక్తుల మధ్య ఉన్న సంబంధం రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారిందని హెచ్చరించారు. సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతం అవుతుందని, కార్పొరేట్లు సంపద విపరీతంగా పెరిగిపోతోందని, ధనవంతులు మరీ ధనవంతులుగా, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని, రోజు రోజుకు సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మరింత దిగజారి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రయత్నాలను తిప్పి కొట్టాలని, లౌకిక, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలన్నారు. పార్టీ కార్యకర్తలు రాజకీయంగా మరింత అవగాహనతో ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన లౌకిక ప్రజాస్వామ్య సమానత్వ విలువలను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. లౌకిక, ప్రజాస్వామ్య వాదులందరూ బీజేపీ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాజకీయ శిక్షణా తరగతులకు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరరావు, ఏన్కూరు, కొణిజర్ల, సింగరేణి, వైరా రూరల్, కామేపల్లి మండలాల కార్యదర్శులు దొంతెబోయిన నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, కుందనపల్లి నరేంద్ర, బాణాల శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు ఏల్పుల రాములు, ఇటికల లెనిన్, కాలసాని సాయి, రేగళ్ళ తిరుమలరావు, షేక్ జానీ, కాట్రేల బిక్షం, భూక్యా లచ్చు, డివిజన్ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్నగర్, నేటి శుభోదయ : జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని బస్ స్టాండ్ మరియు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పోలియో చుక్కలు వేశారు. ప్రతి చిన్నారికి పోలియో నిరోధక టీకా అందేలా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి , హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు పెంటయ్య మురళీమోహన్ అప్పి, సంతోషి భాయి చందులాల్, కొప్పునూరి ప్రవీణ్, రాజు నాయక్, బచ్చలి నరేష్, శివ ఎన్పీ, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్, సుజీవన్, సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, ముబారక్ అలీ ఖాన్, మాజీ జడ్పీటీసీ వెంకటరాం రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, ఉప్పరిగడ్డ గ్రామ సర్పంచ్ చందు నాయక్, నాగమణి, తంగడపల్లి శంకర్, మంగ అశోక్, జయప్రకాశ్, రవితేజ, నీరటి వాసు, షఫీద్దిన్, హెల్త్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

కాంగ్రెస్ వి ఓటు బ్యాంకు రాజకీయాలు

- బిజెపి నాయకుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్

తలకొండపల్లి, నేటి శుభోదయ : గాజా– ఇరాన్ విషయంలో భారత వైఖరి పై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ రాసిన వ్యాసం పై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండించిందని,రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలని విమర్శించింది. గాజా గురించి మాట్లాడతారు.కానీ డాకా లో హిందువులపై జరిగే దారుణాలపై మాత్రం కాంగ్రెస్ పార్టీ స్పందించ రు. ఇండియా అటు పాలస్తీనా ఇటు ఇజ్రాయిల్ గురించి మాట్లాడగలదు. రష్యా– ఉక్రేయిన్,ఇరాన్–యూ ఎస్ విషయాల్లోనూ ఇలాగ స్టాండ్ తీసుకుంటుంది అని రాఘవేందర్ గౌడ్ స్పష్టం చేశారు.

చిన్నారి చిరునవ్వు ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు తొలి అడుగు పోలియో చుక్కలే

- పెంజర్ల 5వ వార్డు సభ్యులు షేక్ అర్బాజ్

షాద్ నగర్ , నేటి శుభోదయ : ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని 5వ వార్డు సభ్యులు షేక్ అర్బాజ్ పిలుపునిచ్చారు ఆది వారం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో గ్రామంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారుఈ సందర్భంగా ఐదవ వార్డు సభ్యులు షేక్ అర్బాజ్ మాట్లాడుతూచిన్నారి చిరునవ్వు ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు తొలి అడుగు పోలియో చుక్కలే అని పేర్కొన్నారు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు తల్లిదండ్రులు ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా ఐదేళ్లలోపు పిల్లలను సమీప పల్స్ పోలియో కేంద్రానికి తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు ప్రతి ఇంటిలోని చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ఆశా కార్యకర్తలు అంగన్‌వాడీ సిబ్బంది వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారుఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు అంగన్‌వాడీ సిబ్బంది,గ్రామస్తులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా బానోత్ రాంబాబు

ఏన్కూర్, నేటి శుభోదయ : తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడి గా ఏన్కూర్ మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన బానోత్ రాంబాబు నీ ఈ రోజు ఖమ్మం గిరి ప్రసాద్ భవన్ లో జరిగిన సంఘ జిల్లా కౌన్సెల్ సమావేశంలో జిల్లా అధ్యక్షుడి గా ఎన్నుకోవడం జరిగింది. పార్టి కుటుంబం నుండి వచ్చిన రాంబాబు అఖిల భారత విద్యార్థి సమాఖ్య మండల, జిల్లా స్థాయిలో విద్యార్థి నాయకుడిగా పని చేసినాడు.విద్యారంగ సమస్యలపై పోరాడే క్రమంలో జైలు కి కూడా వెళ్ళినాడు.ప్రస్తుతం ఏన్కూర్ మండల సీపీఐ సహయ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. ఆదివారం జరిగిన సంఘ జిల్లా కౌన్సిల్ లో అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లడుతూ ....నా పై నమ్మకం తో నన్ను జిల్లా అధ్యక్షుడి గా ఎన్నుకోన్న గిరిజన సంఘం జిల్లా నాయకత్వానికి, సీపీఐ జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలపై పోరాడడానికి ప్రత్యేక కార్య చారణతో ముందుకు వెళ్తామన్నారు.

ఒక చిన్న పోలియో చుక్క జీవితాంతం కాపాడుతుంది

- కైతాపురం జితేందర్

హఫీజ్ పేట్, నేటి శుభోదయ : హఫీజ్ పేట్ డివిజన్ లో హఫీజ్ పేట్ ప్రభుత్వ ఆసుపత్రి, వార్డు ఆఫీస్ , హుడా కాలనీ విద్యా వాణి హై స్కూల్ లో , అంగన్వాడీ కేంద్రంలో,జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగాఐదేళ్లలోపు చిన్నా రులకు,స్థానిక అంగన్వాడీ టీచర్, ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి పోలియో చుక్కలు కార్యక్రమంలో పాల్గొన్న హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్,ఈ సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ.చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది, ఒక చిన్న పోలియో చుక్క జీవితాంతం ఒక చిన్నారిని వికలాంగత్వం నుంచి కాపాడగలదు,మన దేశం ఇప్పటికే పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందినప్పటికీ, అప్రమత్తతతో అర్హులైన ప్రతి చిన్నారికి చుక్కలు అందేలా చూడటం మనందరి సామాజిక బాధ్యత,తల్లిదండ్రులందరూ తమ పిల్లలతో పాటు పొరుగువారి, బంధువుల పిల్లలకు కూడా సమీపంలోని కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయించడం జరిగింది,అలాగే ఎండనక, వాననక ప్రతి ఇంటికీ ఈ సందేశాన్ని చేరవేస్తూ, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం క్షేత్రస్థాయిలో అంకితభావంతో సేవలు అందిస్తున్న వైద్యశాఖ సిబ్బందికి, ఆశా వర్కర్లకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు నా హృదయపూర్వక అభినందనలు తెలపడం జరిగింది,ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్ , మారెళ్ల వెంకటేశ్వర్లు , బీజేపీ యువ మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలరాజు , బీజేపీ నాయకులు నరసింహ , సురేష్ ఇతరులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

ఏన్కూర్, నేటి శుభోదయ : ఏన్కూరు మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. తెలంగాణ ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ బాలకృష్ణ ,డాక్టర్ నాగమణి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ....0–5 సంవత్స రాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం నిర్మా ణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నిన్ను జీవితానికి రెండు పోలియో చుక్కలు అవసరమని మన దేశం మన బాధ్యత అని వ్యాఖ్యానించారు. వైద్యాధికారి బాలకృష్ణ మొబైల్ టీం తో పలు గ్రామాలను సందర్శించారు. ఏన్కూరు మండల వ్యాప్తంగా 96% పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో రావుల నరసింహ మృతి బాధాకరం

- కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ : మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు రావుల నాగరాజు తండ్రి రా వుల నరసింహ గుండెపోటుతో మృతిచెందాడు మరణ వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఆరుట్ల గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం ఆధ్వర్యంలో రావుల నరసింహ నివా సానికి చేరుకొని నరసింహ పై పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొం గర విష్ణువర్ధన్ రెడ్డి అనంతరం నరసింహ కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చి ప్రాగాడ సానుభూతి తెలిపారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఆరుట్ల కురుమ సంఘం అధ్యక్షుడు రావుల భాష కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ దా సరమోని రమేష్ ముదిరాజ్ తలారి కృష్ణ ముదిరాజ్ ఆర్ల శ్రీకాంత్ బత్తుల రాజుగౌడ్ మహమ్మద్ అక్రు రైనా ముదిరాజ్ గొరిగే శ్రీకాంత్ తది తరులు పాల్గొన్నారు

ఐదేళ్ల లోపు పిల్లలకు ఇచ్చే ప్రాణ రక్షక మైన టీకా పల్స్ పోలియో చుక్కలు

- గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా

షాద్నగర్, నేటి శుభోదయ : ఇది ప్రాణం తాకమైన మరియు పక్షవాతా నికి గురి చేసే పోలియో వ్యాధిని నివారించడానికి వేస్తారు.పల్స్ పోలియో ద్వారా పిల్లలకు అదనపు రోగ నిరోధిక శక్తిని అందిస్తుందని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు. కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్త హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ దయానంద్ గుప్తా సూచించారు. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరి అని తెలిపారు.చిన్నారుల ఆరోగ్య రక్షణకు పోలియో చుక్కలు కీలకమని సర్పంచ్ దయానంద్ గుప్తా వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సరిత ఏఎన్ఎం లక్షి ఆశా వర్కర్లు గండి కవిత మీసాల మనీలా పి ఎస్ సి ఎస్ చైర్మన్ పద్మారావు,ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం,గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడు కల్వకోల్ సిద్దు గౌడ్,వార్డ్ సభ్యులు మీసాల స్వప్న,సదానందం, మైలారం శ్రీదేవి సదానందం, గట్టు లక్ష్మీ చంద్రయ్య,పెండ్లిమడుగు అరవింద్ గౌడ్,మై లారం దేవేందర్,గుండు జ్ఞానేశ్వర్,మోడీ వినోద దర్శన్,అంగన్వాడీ టీచర్స్,ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్‌లో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం

- పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి

వికారాబాద్, నేటి శుభోదయ : జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ పట్టణంలోని వార్డ్ నంబర్ 10, 11 పరిధిలోని అనంతగిరిపల్లి, గిరిగేట్‌పల్లిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ద సుధాకర్ రెడ్డి పాల్గొని చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిస రిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ జాతీయ కార్యక్ర మాన్ని విజయవంతం చేసేందుకు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్నారని తెలిపారు. వికారాబాద్ పట్టణంలో 100 శాతం లక్ష్య సాధన కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, రెడ్యా నాయక్, ఎం కిష్టయ్య, నందు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు భారతమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా ప్రజా ప్రభుత్వం

- రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం, నేటి శుభోదయ : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాహసోపేత నిర్ణయాలతో అన్నదాతలకు కొండంత అండగా నిలుస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈనెల 30వ తేదీ మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న 'రైతు ఆశీర్వాద సభ' ఏర్పాట్లను ఆదివారం ఆయన వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్ర మోహన్, కమిషనర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించిన మంత్రి, భారీ వర్షాలు కురిసినా కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలగకుండా జర్మన్ హ్యాంగర్లు, తగిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాల సూచనలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టిందని, ఎలాంటి పరి స్థితులు ఎదురైనా రైతు ఆశీర్వాద సభ అనుకున్నదానికంటే మరింత ఘన విజయాన్ని సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో రైతులు సభకు హాజరవుతారని, ఈ సభ రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం గత రెండున్నరేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ రైతు పక్షపాత ప్రభుత్వంగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయ కత్వంలో తీసుకున్న సాహసోపేత నిర్ణయాల వల్ల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లిం పులను వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం రైతుల పట్ల తన నిబద్ధతను చాటుకుందని పేర్కొన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కుల సమన్వ యంతో, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం అందరూ కలిసి ఈ రైతు ఆశీర్వాద సభను రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విజయ వంతమైన కార్యక్రమంగా నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు.ఇం దిరమ్మ రాజ్యం లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. కేవలం రెండేళ్లలోనే రికార్డు స్థాయిలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలో మరిన్ని వేలాది ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేస్తామని చెప్పారు. కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లోనే నేరుగా నిధులు జమ చేస్తున్నా మని, గ్రామీణ ప్రాంతాల్లో 2.5 లక్షల ఇళ్లు, పట్టణ ప్రాంతాల్లో లక్ష ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కోసం రూ.22 వేల కోట్లను ముఖ్యమంత్రి మంజూరు చేయడం అభివృద్ధిపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్ర సాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధ పురం గ్రామంలో ఈ నెల 30న నిర్వహించ నున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీ షనర్ సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరి శీలించారు. జిల్లా వ్యాప్తంగా రైతులు భారీ సంఖ్యలో ఈ సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం, ప్రధాన వేదిక, రైతుల కూర్చునే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు.రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షం వచ్చినా కార్యక్రమానికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీరు నిల్వ కాకుండా అవసరమైన చర్యలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ సదుపా యాలు, వాహనాల రాకపోకల నిర్వహణ, రైతుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ఇతర మౌళిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకుని, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యుడు రాందాసు నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ప్రజాప్రతి నిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల పేరు చెప్పుకుంటూ అనుచర గణం అక్రమ నిర్మాణాలు

శేరిలింగంపల్లి, నేటి శుభోదయ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజా రాజేశ్వర కాలని, రాఘవేంద్ర కాలనీలలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల పేరు చెప్పుకుంటూ విచ్చల విడిగాఅక్రమ నిర్మాణాలు చేపడుతూ అధికారుల ఆదేశాలు సైతం బేఖాతరు చేస్తూ అక్రమంగా అదనపు అంతస్తుల బిల్డింగ్ నిర్మాణం చేస్తున్న ఉదంతం ఒకటి వెలుగులోకి వచ్చింది దీపక్ అనే రాజకీయ నాయకుడు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ అంతస్తుల భవనాలు నిర్మిస్తు లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. జి హెచ్ ఎం సి అధికారుల ను సైతం వారి ఆదేశాల ను బేఖాతరుచేస్తూ అక్రమ నిర్మాణ దారుల వద్ద సొమ్ములు తీసుకుని పబ్బం గడుపుతున్న ఈ నాయకుడి తీరు వివాదాస్పదం అవుతూ వస్తుంది. ఒక పక్క ప్రభుత్వం పట్టణ ప్రణాళిక విభాగం కి అక్రమ నిర్మాణాలు చేపట్టే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని బిల్డింగ్ లు సీజ్ చేయాలని ఆశిస్తూ చర్యల కి ఉపక్రమిస్తుంటే పిర్యాదులు చేసిన సదరు దీపక్ సంబంధించిన మూడు బిల్డింగులపై చర్యలు తీసుకోవడం లేదని పౌరసమాజం ప్రశ్నిస్తుంది. 50 మంది నివాసం ఉండే బిల్డింగ్ లో అదనపు అంతస్తుల నిర్మాణం చేసి వందలాది మందికి నివాసం కల్పించి డ్రైనేజ్, వాటర్, ట్రాఫిక్ జామ్ లాంటి సమస్యలు తలెత్తేలా చేస్తున్న అక్రమార్కుల కి కళ్ళెం వేసేలా ఇప్పటి కైనా అక్రమ నిర్మాణాల జి హెచ్ ఎం సి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు.. ఆరోగ్యవంతమైన భారతదేశానికి మనందరి బాధ్యత.. - కార్మిక నేత ముద్దంగుల తిరుపతి

శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :
ఆదివారం రోజు శేరిలింగంపల్లి నియోజక వర్గం మియాపూర్ 240 డివిజన్ పరిధిలోని సెయింట్ రీటా హై స్కూల్‌లో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. పోలియో వ్యాధి నుంచి రక్షణ ప్రతి చిన్నారి ఆరోగ్యమే మన లక్ష్యంఈ సందర్భంగా అధిక సంఖ్యలో తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులను తీసుకువచ్చి పల్స్ పోలియో చుక్కలు వేయించడం ఎంతో సంతోషాన్ని కలిగించింది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత భారత దేశ నిర్మాణానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దంగుల తిరుపతి రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మన్నె నరేందర్ ముదిరాజ్ గార్లు పాల్గొన్నారు.

నిండుజీవితానికి రెండుచుక్కలు

- మాజీకార్పొరేటర్ హమీద్ పటేల్..

కొండాపూర్, నేటి శుభోదయ :
కొండాపూర్ డివిజన్‌లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబం బాధ్యత అని, ప్రభుత్వం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పోలియో అనేది చిన్నారుల్లో శాశ్వత అంగవైకల్యానికి దారితీసే ప్రమాదకర వైరస్ వ్యాధి. అయితే, సమయానికి పోలియో చుక్కలు వేయించడం ద్వారాఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చు. అందుకే ప్రభుత్వం ప్రతి సంవత్సరం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ ఉచితంగా పోలియో చుక్కలను అందిస్తోంది. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలంటే ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా

మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులుయన్. రూపారెడ్డి, జె. బలరాంయాదవ్, డా.రమేష్ గౌడ్, తిరుపతి యాదవ్, తోటవెంకటరమణమోదుగు ప్రసాద్ రావు, పుణ్యవతి, గిరి గౌడ్, కేశం కుమార్ ముదిరాజ్, సత్తిబాబు, నీలం లక్షి నారాయణ ముదిరాజ్, నీలం లక్ష్మణ్ ముదిరాజ్, సయ్యద్ ఖాసీం, నాగరాజు,నరేష్, విజయ్, జహంగీర్, రఫియా బేగం, ప్రభాకర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అండదండలతో ఫామ్ ల్యాండ్స్ పేరుతో ఘరానా మోసం.

శేరిలింగంపల్లి, సంగారెడ్డి : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగలిగిద్ద, సిర్గాపూర్, మనూర్, కంగ్టి,మండలాలలో విచ్చలవిడిగా ఫామ్ లాండ్స్ మోసాలు ఎక్కడ చూసినా ఫామ్ ల్యాండ్స్ బోర్డులు కనిపిస్తాయి. కొత్త కొత్త వెంచర్లు మాయమాటలు చెబుతూ పక్కనే బీదర్ విమానాశ్రయం ఉంది, రైల్వే స్టేషన్ ఉంది, బీదర్ చాలా దగ్గరలో ఉంది అని చెప్తూ బురిడీ కొట్టిస్తున్నారు. హైదరాబాద్ నుండి కార్లలో తీసుకొచ్చిన అమాయక ప్రజలను గుంటల భూములను బుక్ చేసుకుంటే మంచిది లేదంటే వెంచర్ దగ్గర వదిలిపెట్టి వెళ్ళిపోతున్నారు.. గత 15 రోజుల క్రితం హైదరాబాదు నుండి ఒక కారులో నలుగురిని అతి తక్కువ ధరలకు భూములు ఇప్పిస్తామని తీసుకువచ్చి తడకల్ మండల పరిధిలో ఒక వెంచర్లో వదిలిపెట్టి పోవడం జరిగింది.కొత్తగా వెంచర్ వేసినప్పుడు గుంటలు సపరేట్ రోడ్లు వేసి అమ్ముతున్నారు. అయిపోయాక రోడ్లను కూడా అమ్మేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఎందుకు అధికారులు పట్టించుకోవడం లేదు ఈ మోసం అంతా ఇంతా కాదు ఎంత దొరుకుతే అంత దోచుకుంటున్నారు. ఇక్కడ నారాయణఖేడ్ కు మంచి పేరుంది ఆ పేరును వెంచర్లు వేసి నారాయణఖేడ్ పేరును పాడు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయం కి గండిపడుతున్న పట్టించుకోని అధికారులు ఎమ్మార్వో ఆఫీస్ లో పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన అడిగే అధికారులు లేకపోయారు యదేచ్ఛగా రిజిస్ట్రేషన్లు చేస్తూ చేతులు తెలుపుకుంటున్నారు సి ఆర్ ఆర్ అనే ఫార్మ్ ల్యాండ్ నారాయణఖేడ్ మండలంలోని రుద్రారం గ్రామ శివారులో ఉంది నాగలగిద్ద మండలాలలో కరస్కుర్తి వల్లూరు శివారులో బోర్లు వెలిశాయి. చెప్పుకున్నోనికి చెప్పుకున్నంత అక్కడ వెళ్లి చూస్తే మాత్రం వెంచర్లో ఏముంటాయి చెట్లు పెట్టాము కొత్త కొత్త మాటలు చెప్తుంటారు హైదరాబాద్ నుండి అమాయక ప్రజలను తెచ్చి మోసం చేస్తున్నారు ఆదివారం వచ్చిందంటే వందల కార్లు నారాయణ ఖేడ్ లో ప్రత్యక్షమవుతాయి ఎన్నిసార్లు ఇక్కడికి ఎందుకు వచ్చాయని అడిగినాథుడు ఉండడు ఇక్కడ వెంచర్ యజమానులది ఆడింది ఆట పాడింది పాట చాలామంది లక్షల రూపాయలు పొడ గొట్టుకొని బాధపడుతున్నారు ఎవరినైనా డబ్బులే కానీ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. తక్కువ రేట్లకు భూములు కొని ఫార్మ్ ల్యాండ్ అంటూ మోసాలు చేస్తున్నారు ఒక గుంటకు రేటు పెట్టి రెండు గుంటలు రేట్లలో ఒక ఎకరా భూమి వస్తుంది కానీ ఆ హైదరాబాద్ నుండి వచ్చే ప్రజలకు ఇక్కడ రేట్లు

తెలియక గుంటల పేరుతో డబ్బులు దొబ్బుకుంటున్నారు నారాయణఖేడ్ నియోజకవర్గం లో చాలా వెంచర్లు ఉన్నాయి ఊరు బోర్లు కనిపియ్యయి కానీ వెంచర్ల బోర్డు మాత్రం ఎక్కడ చూసినా అదే ప్రత్యక్ష మైతాయి ఆ బోర్డులను చూసి అమాయకులను మోసం చేస్తున్నారు గట్టు గుట్ట అనే తేడా లేకుండా బోర్డులు పెట్టి ఫామ్ లాండ్స్ అంటూ తీసుకొచ్చి అమాయకులను మధ్యాహ్నం భోజనం పెట్టి కార్లలో హైదరాబాద్ నుంచి కొంతమంది బ్రోకర్ల ద్వారా జనాలను తరలించి వారికి మంచి భోజనాలు ఏర్పాటుచేసి కొందరు అవినీతి అధికారులు అండదండలతో గుంటలలో భూములు అమ్మకాలు జరుగుతున్నాయి, ఇప్పటికైనా అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

-కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు

ఏన్కూర్, నేటిశుభోదయ : మధిర నియోజక వర్గంలోని చింతకాని మండలం జగన్నాధపురంలో జూన్ 30న నిర్వహించే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించే వేదికగా చరిత్ర సృష్టిస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే ఈ కార్యక్రమానికి ఏన్కూరు మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని , మండలం నుంచి యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఏబిఏపి రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ టి.వి.పుల్లంరాజు 2వ సారి ఏకగ్రీవ ఎన్నిక

ఖమ్మం, నేటిశుభోదయ : అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచార సభ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం నిర్మల్ జిల్లా బాసర లోని వడ్డేపల్లి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్ అధ్యక్షత వహించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ బీ ఏ పి ఆధ్వర్యంలో శబరిమల నారాయణ తోడులో ఏర్పాటు చేసిన అన్నదాన మందిరం గురించి వివరించారు. రాష్ట్ర కార్యదర్శి దుశెట్టి భాస్కర్ కార్యదర్శి నివేదిక సమర్పించారు. కేరళ, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ నుంచి విచ్చేసిన గురుస్వాములు ప్రసంగించారు. అధ్యక్షులు పుల్లంరాజు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యం లో వివిధ జిల్లాల్లో ఉత్తరానక్షత్రం రోజున స్వామి పేరుతో వివిధ స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం జాతీయ అధ్యక్షులు కె అయ్యప్పదాస్ ఎన్నికల అధికారిగా, రాచరమేష్ ఏ బి ఏ పి పరిమనెంట్ ట్రస్టీ పరిశీలకులు గా ఉంది 2026-28 సంవత్సరాల ద్వి వార్షిక ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో డాక్టర్ తోకచిచ్చు వెంకట పుల్లంరాజు ఏకగ్రీవంగా రెండవసారి ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి జాతీయ కార్యదర్శి బెల్లపు హరిప్రసాద్, జాతీయ ఉపాధ్యక్షులు బేతి తిరుమల రావు, కార్యదర్శి జి శేఖర్, తెలంగాణ లోని అన్ని జిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు.

మెదక్ జిల్లాలో 97.8 శాతం పల్స్ పోలియో విజయవంతం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.గణేశ్వర్

మెదక్, నేటి శుభోదయ : మెదక్ జిల్లాలో (పోలియో ఆదివారం) 19 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , 157 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు , 1 అర్బన్ హెల్త్ సెంటర్ , కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పటల్ పరిధిలో గల 5 సంవత్సరముల లోపు పిల్లలకు 97.8 శాతం పోలియో చుక్కలు వేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గణేశ్వర్ తెలిపారు .457 పోలియో బూతులు, 46 రూట్లు, 20 ట్రాన్సిట్ సెంటర్లు, 872 టీమ్స్ , 1828 సిబ్బంది ద్వారా 75496 మంది పిల్లలకు గాను ఈరోజు 73643 మంది పిల్లలకు (97.8 శాతం) పోలియో చుక్కలు వేశామని, నాతో పాటు , జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. జయశ్రీ , డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ. లు , ప్రోగ్రాం అధికారులు , మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొని పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . ఈరోజు పోలియో బూత్ ల వద్ద పోలియో చుక్కలు వేసుకోని 5 సంవత్సరాల లోపు పిల్లలకు వారి ఇంటివద్దకే వెళ్లి రేపు, ఎల్లుండి (29,30 తేదీలలో) పోలియో చుక్కలు వేస్తామని , రాష్ట్ర హెల్త్ కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఒక్కరూ కూడా మిగలకుండా ఆక్షన్ ప్లాన్ ద్వారా పర్యవేక్షణ చేశామని , పల్స్ పోలియో ప్రోగ్రాం రాష్ట్ర పరిశీలకులు డా. అరుణ్, జాయింట్ డైరెక్టర్ జిల్లాలో పర్యవేక్షణ చేస్తున్నారని , రాజకీయ ప్రతినిధులకు , జిల్లా అధికారులకు,జర్నలిస్టులకు , ప్రజలకు , సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు .

మానవత్వం చాటుకున్న స్నేహితులు

తలకొండపల్లి, నేటి శుభోదయ : మానవత్వం చాటుకున్న 2008–2009 పదవ తరగతి స్నేహితులు.రంగారెడ్డి జిల్లా తల కొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2008– 2009 పదవ తరగతి బ్యాచ్ చిన్ననాటి స్నేహితుడు వెంకటాపూర్ గ్రామానికి చెందిన గొర్రె మల్లేష్ అనారోగ్యంతో హైదరాబాద్ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని తెలిసిన స్నేహితులు బాధపడుతూ ఆ కుటుంబానికి 40,000/– 40 వేల రూపాయలు హాస్పిటల్ కి వెళ్లి మల్లేష్ ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో బాల్య స్నేహితులు శ్రీకాంత్, ఇబ్రహీం, కృష్ణ,కవిజానీ, ప్రవీణ్ రెడ్డి, బాలకృష్ణ, భాస్కర్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

0–5 ఏళ్ల చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించండి

- గ్రామ సర్పంచ్ ఏదిరె నాగేశ్వర్

కేశంపేట, నేటి శుభోదయ : కేశంపేట మండల పరి ధిలోని బోదునంపల్లి గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్ర మాన్ని గ్రామ సర్పంచ్ ఏ. నాగేష్ ప్రారంభిం చారు. కార్యక్రమంలో భాగంగా 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించా లంటే ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయిం చాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వినోద, ఏఎన్ఎం భాగ్యమ్మ, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. కార్యక్రమం విజయవంతంగా సాగడంతో గ్రామ ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

సింగరేణి మండలంలో విస్తృతంగా పర్యటించిన బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్

ఖమ్మం, వైరా, నేటి శుభోదయ : పేదలకు మరింత చేరువ అవ్వాలనే లక్ష్యంతో మంచి జీవితాన్ని సైతం పేదలకే అంకితం చేస్తానని శపథం చేసిన బానోత్ మదన్ లాల్ మనీషా లక్ష్మీ పేర్కొన్నారు. ఆదివారం పేరేపల్లి, పొలంపల్లి, భాగ్య నగర్ తండా, అలియాతండా, గ్రామాలలో పర్యటిస్తూ పలు కుటుంబాలను పరా మర్శించారు. పర్యటిస్తూ ప్రజల బాగోగులను అడిగి తెలుసుకున్నారు.ఎవరు కూడా అధైర్య పడకండి నేను మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాబోయే ఎలక్షన్లలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని మనిషా లక్షి మదన్ లాల్ ధీమా వ్యక్తంచేశారు. పేరేపల్లి గ్రామం మాజీ ఉప సర్పంచ్ బుడిగం ప్రభాకర్ సోదరుడు బుడిగం శ్రీనివాస్ (మెడికల్ షాప్) అనారోగ్యాలతో మరణించారు. వారి పార్థి దేహాన్ని పూలమాల వేసి నమస్కరించి నివాళులర్పించారు. వారి అంతిమయాత్రలో పాల్గొన్నారు. పోలంపల్లి గ్రామంనికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ ఈసల రాజు అనారోగ్యాలతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. భాగ్యనగర్ తండా గ్రామం బిఆర్ ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కేలత్ బావసింగ్ అనారోగ్యాలతో మరణించారు. వారి భౌతికయాన్ని పూలమాలవేసి నమస్కరించి నివాళులర్పించారు . అనంతరం అదే గ్రామంలో అంకిత కొద్దిరోజుల క్రితం అనారోగ్యాలతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అదే గ్రామంలో గుగులోత్ చంప దిశ దిన కర్మలో హాజరై చిత్రపటాన్ని నమస్కరించి నివాళుల ర్పించారు. అలియా తండా గ్రామంలో ధారావత్ హరిసింగ్ దిశ దిన, కర్మలో హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరించి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామంలో వాంకోడోత్ నగేష్ ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు.. ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు

- గ్రామ సర్పంచ్ గన్నోజు వేణుగోపాల్ చారి



కేశంపేట, నేటి శుభోదయ : కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ గన్నోజు వేణుగోపాల్ చారి పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో మాట్లాడిన ఆయన, పోలియో అనేది చిన్నారులను శాశ్వత అంగవైకల్యా నికి గురిచేసే ప్రమాదకరమైన వైరల్ వ్యాధి అని, దీనిని పూర్తిగా నివారించే అత్యంత ప్రభావవంతమైన మార్గం పోలియో చుక్కలేనని తెలిపారు.ప్రతి పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్లలోపు చిన్నారులంద రికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారిని కూడా వదిలిపెట్టకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలియో చుక్కల ద్వారా పిల్లలకు వైరస్ నుంచి రక్షణ లభించడమే కాకుండా, శాశ్వత అంగవైకల్యం వచ్చే ప్రమాదం తగ్గి, ఆరో గ్యకరమైన ఎదుగుదలకు దోహదపడుతుందని చెప్పారు. అలాగే సమాజంలో పోలియో వ్యాప్తిని అరికట్టడంతో పాటు దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించడంలో ప్రతి కుటుంబం భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యక ర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం, నేటి శుభోదయ : అభివృద్ధి, సంక్షేమం ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గం లో ఆదివారం నేలకొండపల్లి మండలంలోని గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాలు నిర్వహించారు. నేలకొండపల్లి మండలం అప్పలనర్సిం హాపురం నుండి గండ్రాయి వరకు రూ. 3 కోట్ల10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రహదారి నిర్మాణ పనులకు, సుమారు రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నూతన చేపట్టనున్న కొర ట్లగూడెం గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రాజారాంపేటలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందించ డంతో పాటు, మౌళిక వసతుల కల్పన కు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు నచ్చి, మెచ్చి ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల అభ్యున్నతే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి సంక్షేమ పథకం నేరుగా పేద ప్రజల గుమ్మం చేరేలా పారదర్శకంగా అమలు చేస్తున్నామని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు సుమారు రూ. 63 వేల కోట్ల మేర వడ్డీ లేని రుణాలను మంజూరు చేసి ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మహిళల స్వయం ఉపాధి కోసం పెట్రోల్ బంకుల కేటాయింపుతో పాటు, నేలకొండపల్లి మండలంలోని మహిళా సంఘాలకు త్వరలోనే ఒక రైస్ మిల్లును మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో తొలిసారిగా ద్వాక్రా మహిళలకు రైస్ మిల్లును అందించిన ప్రభుత్వం ఇదేనని పేర్కొంటూ, భవిష్యత్తులో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మహిళా సంఘాలకు రైస్ మిల్లులు మంజూరు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నాణ్యమైన సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహాలను అందిస్తున్నా మని చెప్పారు. ఇప్పటికే మొదటి విడత ఇళ్లను మంజూరు చేశామని, రెండో విడత కొనసాగుతోందని, అనంతరం మూడవ, నాలుగో విడతలకూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కేవలం మంజూరు పత్రాలు ఇవ్వడమే కాకుండా, ఇంటి నిర్మాణం ఏ దశలో ఉంటే ఆ దశకు అనుగుణంగా ప్రతి సోమవారం నిధులను ఎలాంటి లంచాలకు తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమే అని స్పష్టం చేశారు.ప్రజల విశ్వాసంతో ఏర్పడిన ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని, గతంలో ప్రజలు సరైన తీర్పు ఇచ్చినట్లే భవిష్యత్తులో కూడా అభివృద్ధి, సంక్షేమాన్ని బలపరిచే ప్రభుత్వానికే ప్రజలు మద్దతు ఇస్తారనే పూర్తి విశ్వాసం తమకు ఉందని అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని ప్రాధాన్యతగా తీసుకుని దశలవారీగా పూర్తి చేస్తామని, గ్రామీణాభివృద్ధే రాష్ట్ర సమగ్రాభివృ ద్ధికి పునాది అని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు, అశ్వారావుపేట, పినపాక, భద్రాచలం ఎమ్మెల్యే లు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

"నా ఓటు – నా హక్కు – నా బాధ్యత" నినాదంతో నిర్ధవెల్లిలో ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమం

కేశంపేట, నేటి శుభోదయ : ప్రజాస్వామ్యానికి ఓటే మూలస్తంభమని, ప్రతి అర్హ పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకో వాలని కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుమగల్ల రమేష్ పిలుపునిచ్చారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా నిర్ధవెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామ ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమం ఉద్దేశం కేవలం కొత్త ఓటర్లను నమోదు చేయడం మాత్రమే కాదని, ఓటరు జాబితాను పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడం కూడా ముఖ్య లక్ష్యమని తెలిపారు. అర్హుల పేర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, పేర్లలో పొరపాట్ల సవరణ, ఫోటోలు, ఇతర వివరాల నవీకరణ వంటి ప్రక్రియలు ఈ కార్యక్ర మంలో భాగమని చెప్పారు.18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి యువకుడు, యువతి తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని, ఇప్పటికే ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు కూడా తమ వివరాలను పరిశీలించి అవసరమైతే వెంటనే సవరించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన పెంచేందుకు ప్రతి ప్రజాప్రతినిధి, రాజకీయ కార్యకర్త, చైతన్యవంతుడు కృషి చేయాలని కోరారు.గ్రామ సర్పంచ్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ,,యువత ప్రజాస్వా మ్యానికి బలమైన శక్తి అని, వారి భాగస్వామ్యంతోనే దేశ భవిష్యత్తు మరింత బలపడుతుందని అన్నారు. ఒక ఓటు ప్రభుత్వాలను ఏర్పాటు చేయగలదని, ప్రజల జీవితాలను మార్చగలదని, అందుకే ప్రతి ఓటు అమూల్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సఫూర్ ఆమేర్, బీఎల్ఓ ప్రేమలత, బీఎల్ఏలు, వార్డు సభ్యులు చంద్రయ్య, రిజ్వానా బేగం, మోహిజ్, వెంకటమ్మ, మల్లయ్యతో పాటు గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

రైతు ఆశీర్వాద సభ పోస్టర్ ఆవిష్కరించిన వైరా ఎమ్మెల్యే

ఏన్కూరు, నేటి శుభోదయ : మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో ఈ నెల 30న జరగనున్న రైతు ఆశీర్వాద సభ పోస్టర్‌ను ఏన్కూర్ మండల కేంద్రంలోని కమ్మవారి కళ్యాణ మండపంలో ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆవిష్కరించారు. సభను విజయవంతం చేసేందుకు నాయకులు సమన్వయంతో పనిచేయాలని, రైతు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు మండల ఇన్‌చార్జి రోశయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ చైర్మన్ లచ్చిరాం నాయక్, జిల్లా కమిటీ కార్యదర్శులు కొప్పుల ప్రభావతి రెడ్డి, సామేలు, మాజీ ఎంపిటిసి మేడా ధర్మారావు, మాజీ మార్కెట్ చైర్మన్ లాలూ నాయక్, మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నల్లమల శివకుమార్, ఓబిసి మండల



అధ్యక్షుడు మొగిలి నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ మాలోత్ నరసింహారావు, చిన్న స్వామి,పంతగాని నరేష్, సర్పంచులు,ఉప సర్పంచులు, మండల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దప్పిక తీర్చడానికి స్వంత నిధులతో నూతన బోరు వేచిన కార్తిక్ రెడ్డి

రాజేంద్ర నగర్, నేటి శుభోదయ : మైలార్‌దేవ్ పల్లి డివిజన్ వాంబే కాలనీ,రాజీవ్ గృహకల్ప లో బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి,కార్తిక్ రెడ్డి 3 బోర్లు ఎండిపోవడం జరిగింది. ఈ విషయం కార్తిక్ రెడ్డి ద్రుష్టికి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ తీసుకుపోవడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి స్వంత నిధులతో నూతన బోర్ వేయించారు. విత్ బోర్ మోటర్ 2,25000/– రూపాయలతో దీనిని కాలనీ ప్రజల,పార్టీ నాయకుల సమక్షంలో ప్రారంభించారు.ఈ కార్యక్ర

మంలో కోలన్ సుభాష్ రెడ్డి,డి,రమేష్,అధ్యక్షులు వెంకటేష్,లక్షి రాజ్,రాము యాదవ్, రాజేష్ యాదవ్,రఘు యాదవ్, జయమ్మ, లక్ష్మమ్మ, జగన్,నరేష్,శేఖర్,మధుచారీ,సరితమ హేష్, చిర ంజీవి, ప్రవీణ్, ఈ శ్వర్, ప్రవీణ్ గౌడ్,జగదీష్,రవీందర్ యాదవ్,అరుణ,వెంకటమ్మ,శ్యామల,ధనలక్షి ,నిరోషా,ఉదయ్, సాయి,సతీష్,పూజ,గోదావరి,జయంతి,శాంతమ్మ,వెంకటయ్య,చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్, రాజు,నరేష్,సాయి,నవీన్,విశాల్,తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో మొదటి వార్షికోత్సవం

- మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్.

రాజేంద్రనగర్, నేటి శుభోదయ : కిస్మత్ పూర్ లోని ఇందిరమ్మ కాలనీలో శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో మొదటి వార్షికోత్సవం కార్యక్రమం గత మూడు రోజులుగా మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది చివరి రోజు చండీ హోమము కుంకుమార్చన అన్నప్రసాదం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ మేయర్ మహేందర్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ రాందాస్ ముదిరాజ్,మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్,నాయకులు పాపయ్య యాదవ్,మాధవరెడ్డి,జగదీష్ గౌడ్,భీమార్జున్ రెడ్డి,అర్జున్ గౌడ్,సుమన్ హరీష్,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది.వివిధ కాలనీలకు చెందిన మహిళలు పాల్గొని అమ్మవారి పూజలు అర్చనలు చేయడం జరిగిందన్నారు.



డిసిఎంఎస్ లో అక్రమాలు అవాస్తవం

- డిసిఎంఎస్ ఇన్ చార్జి మేనేజర్

ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం డిసిఎంఎస్ అక్రమాలు అవాస్తవం అని డిసిఎంఎస్ ఇన్ చార్జి మేనేజర్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం ప్రతికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం డిసిఎంఎస్ కి సంబంధించి వడ్ల కొనుగోలులో అక్రమాలు అనే శీర్షికపై వివరణ ఇచ్చారు. డిసిఎంఎస్ ఖమ్మం ఆధ్వర్యంలో చేసిన వడ్ల కొనుగోలు గత నాలుగు సంవత్సరాలలో చేసిన వ్యాపారం విలువ కేవలం నాలుగు కోట్ల మాత్రమే అని తెలిపారు. వడ్ల కోనుగోలు లో రూ పది కోట్లకు పైగా అక్రమాలు అనేది పూర్తిగా అవాస్తవం అని తెలిపారు. ఏఓ, ఏఈఓ ల లాగిన్ ఐడిలు కేవలం ఏఓ, ఏఈఓ ల ఆధార్ కార్డు కి అనుసంధానం మై ఉండటం వలన ప్రతి సందర్భంలో వారికి మాత్రమే ఓటిపి వెళ్ళుతుంది. కావున వారి ఐడిలు అనే మాట పూర్తిగా అవాస్తవం అని వివరించారు. వడ్ల కొనుగోలు సమయంలో రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తీసుకుని వచ్చిన ధాన్యాన్ని కి ఎటువంటి తరగు ఉండదు అని తెలిపారు. కేవలం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని ధాన్యానికి మాత్రమే తరుగు అనేది రైతుల ఇష్టపూర్వకంగా తీయటం జరుగుతుంది అని తెలిపారు. ధాన్యం తరుగులకు డిసిఎంఎస్ సంస్థకు ఎటువంటి సంబంధం లేదు అని తెలిపారు. వడ్ల కోనుగోలు ప్రక్రియలో భాగంగా ముందుగా పిఏసిఎస్ ద్వారా కోనుగోలు కేంద్రాల ఫోటోలు, మౌలిక వసతులు ఇతర విషయాలు ఆన్ లైన్ నందు అప్లోడ్ చేయటం జరుగుతుంది అని తెలిపారు. ఓపి ఎం ఎస్ ద్వారా రైతుల యొక్క రిజిస్ట్రేషన్ ను, ధ్యానం కోనుగోలు చేసిన అనంతరమే మిల్లులకు ధ్యానం సరఫరా చేయటం జరుగుతుంది అని తెలిపారు.ఆన్ లైన్ ద్వారానే సంబంధిత మిల్లులు ధ్యానం దిగుమతి యొక్క ఆమోదం తెలుపుతారు అని తెలిపారు. మిల్లురు యొక్క ఆమోదం తరువాత సివిల్ సప్లయ్ వారు ఆన్ లైన్ ద్వారానే రైతుల ధ్యానానికి సంబంధించిన నగదును రైతుల ఖాతాలోనే నేరుగా జమ చేయటం జరుగుతుంది అని తెలిపారు. ఇందులో ఎటువంటి అక్రమాలకు తావు ఉండదు అని తెలిపారు. ధ్యానం కోనుగోలు నిర్వహణ ప్రక్రియ పూర్తిగా ఆన్ లైన్ లో మాత్రమే జరుగుతుంది అని తెలిపారు. ధాన్యం కొనుగోలు మొత్తం ప్రక్రియలో సివిల్ సప్లై శాఖ అధికారులు మండల స్పెషల్ ఆఫీసర్లు తహసిల్దారు మరియు రెవెన్యూ శాఖ సిబ్బంది ఇతర ప్రభుత్వ అధికారుల యొక్క నిరంతరణ పర్యవేక్షణలో మాత్రమే జరుగుతుంది.ధాన్యం కొనుగోలు ప్రక్రియ నందు ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండదు.డిసిఎంఎస్ ఖమ్మం నందు పని చేస్తున్న సిబ్బంది గత ఎనిమిది సంవత్సరాలుగా సంస్థ యొక్క అభివృద్ధి కోసం పని చేస్తున్నారన్నారు. ఎప్పటికైనా తమను రెగ్యులర్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తిస్తుంది అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. డిసిఎంఎస్ సంస్థ గతంలో వ్యాపార నిర్వహణ కోసం రూ పది కోట్లకు అప్పులు చేసింది అని తెలిపారు. గతంలో చేసిన అప్పుల్లో సుమారు నాలుగు కోట్ల రూపాయల అప్పులు వివిధ కార్పొరేషన్లులకు , బ్యాంకులకు చెల్లించటం జరిగింది అని తెలిపారు. అదే విధంగా గత పదహారు సంవత్సరాల నుండి డిసిఎంఎస్ ఖమ్మం నందు పని చేసి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు, చనిపోయిన ఉద్యోగులకు సంబంధించిన పాత బకాయిలు అయినటువంటి జీతాలు, పిఎఫ్, గ్రాడ్యూటీలు, పెన్షన్లు, ఇతర బకాయిలు సుమారు కోటి రూపాయల మేర చెల్లించటం జరిగింది అని తెలిపారు. డిసిఎంఎస్ ఖమ్మం వారు ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వడ్ల కోనుగోలు, మొక్కజొన్న కోనుగోలు, కందులు, పెసలు కోనుగోలు ఎరువులు, విత్తనాలు , పురుగు మందుల వ్యాపారం నిర్వహిస్తోంది అని తెలిపారు. ప్రభుత్వ ఆదేశించిన ప్రతి వ్యాపారాన్ని ఎటువంటి అవకతవకలు లేకుండా పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావాలని కొందరు డిసిఎంఎస్ సంస్థ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు అని తెలిపారు. సంస్థ పై బురద జల్లే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోనేందుకు డిసిఎంఎస్ సిద్దం అవుతోంది అని తెలిపారు.

ప్రతిభావంతులకు విశ్వస్ఫూర్తి - విశ్వకీర్తి అవార్డులు

ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం నగరం గాంధీ చౌక్ లోని వర్తక సంఘం భవనంలో విశ్వకర్మ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 2026 విద్యా సంవత్సరానికి గాను టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు విశ్వస్ఫూర్తి, విశ్వకీర్తి అవార్డులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా జూనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 98.16 పర్సంటేజ్ మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచిన నంచర్ల వేద వ్యాస్ ను ఆయన తల్లిదండ్రులను శాలువా కప్పి ఘనంగా సత్కరించి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. విద్యార్థులు విద్యలో ప్రతిభతో పాటు ఉన్నత విలువలను అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని వక్తలు ఆకాంక్షించారు. అత్యుత్తమ మార్కులు సాధించడంలో ప్రతిభ చూపిన 70 మందికి పైగా విద్యార్థులు ఈ పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్య



క్రమంలో వేవా రాష్ట్ర, జిల్లా నాయకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేస్తున్న ఎన్ సీ సీ ఎయర్ వింగ్ కాండేట్ బండి అక్షయ గౌడ్

శామీర్ పేట, నేటి శుభోదయ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో సికింద్రాబాద్ పీజీ కాలేజీకి చెందిన ఎన్ సీ సీ విద్యార్థులు పలు ప్రాంతాల్లో జరిగిన పోలింగ్ కేంద్రాలకు సహాయ సహకారాలు అందించారు. పిజి లకు చెందిన ఎన్ సీ సీ ఎయిర్ వింగ్, ఆర్మీ విభాగాలకు చెందిన 50 మంది ఎన్ సీసీ విద్యార్థులు పల్స్ పోలియో కేంద్రాల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తూ అధికారులకు సిబ్బందికి సహకరించారు.

మదిని తాకిన మధుర స్వరాలు

ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ : స్వరాజ్ ఆర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఆదివారం రాత్రి ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన స్వరాజ్ మధుర స్వరాలు

ప్రేక్షకుల మదిని పరవశంలో ముంచెత్తాయి. గాయకులు వంజా మాలతినాయుడు,వీవీ రెడ్డి,లక్ష్మీనారాయణాచార్యులు, మోహనకృష్ణ, వసంత్, దేవమణి,కుటుంబరావు,కీర్తన,స్నేహ,భౌమిక్ సాయి ఆలపించిన గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ముఖ్యంగా సీతారాముల కళ్యాణం గీతాన్ని గాయనీమణులంతా ప్రత్యేక వస్త్రధారణతో కలసి పాడిన గీతం బృందగానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.భక్తిగీతాల గాయకుడు రాయల నాగసాయి వ్యాఖ్యానం అందించారు.

అలరించిన 'నా పాట పంచామృతం'

ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ : స్వరాజ్ ఆర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం పగలు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన నా పాట పంచామృతం అనే సినీ గీతామృతం అలరించింది.సీనియర్ గాయకులు వీవీ రెడ్డి,లక్ష్మీప్రసన్న,దేవమణి,బాలు స్వరాలు వసంత్,జి. నాగభూషణం,వెంకటనరసయ్య,లక్కీ స్వరూప,కుటుంబరావు,భౌమిక్ సాయి,శేఖర్ బాబు,శంకర్,కల్యాణి, శకుంతల,పావని,మాధవి ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.సంస్థ అధినేత కుటుంబరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించగా భక్తిగీతాల గాయకుడు రాయల నాగసాయి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

చిత్రలేఖన పోటీకి అనూహ్య స్పందన

ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ : స్వరాజ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన పర్యావరణం పరిరక్షణ అంశంపై జరిగిన చిత్రలేఖన పోటీకి బాలల నుంచి అనూహ్య స్పందన లభించింది. నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన బాల బాలికలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. 50 మందికి పైగా చిన్నారులు ఈ పోటీలో పాల్గొనడం విశేషం. ఖమ్మంలో సృజనాత్మకతను వెలికితీసే చిత్రలేఖన పోటీ జరగక చాలా కాలం కావడంతో ప్రస్తుతం నిర్వహించిన కార్యక్రమానికి స్పందన లభించింది. సెయింట్ జోసఫ్ హైస్కూల్ డ్రాయింగ్ మాస్టర్ దేవరాజు,ప్రముఖ మెజీషియన్ కెవి చారి స్కౌట్స్ అండ్ గైడ్స్ లీడర్ మైలవరపు గిరిజాదేవి ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా స్వరాజ్ ఆర్ట్స్ కుటుంబరావు పర్యవేక్షించారు.

ఉత్తమ విద్యార్థులకు విశ్వస్ఫూర్తి, విశ్వకీర్తి అవార్డులు

ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం వర్తక సంఘం భవనంలో విశ్వకర్మ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు విశ్వస్ఫూర్తి, విశ్వకీర్తి అవార్డులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా జూనియర్ ఇంటర్మీడియట్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచిన ఇటికాల సాయి విశ్వనాథ్ను ఆయన తల్లిదండ్రులతో కలిసి ఘనంగా సత్కరించి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు. విద్యార్థులు విద్యలో ప్రతిభతో పాటు ఉన్నత విలువలను అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని వక్తలు ఆకాంక్షించారు. మార్కులు సాధించడంలో అత్యుత్తమ ప్రథమ చూపిన 70 మందికి పైగా విద్యార్థులు ఈ పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల క్ట్రికల్ ఎస్ఈ శ్రీనివాసాచారి, పీజీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ పాపాచారి, వీఈడబ్ల్యూఏ బాధ్యులు గురు బ్రహ్మం, వజ్రాల కిరీటి, సువర్ణ ప్రసాద్ తదిత రులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, నేటి శుభోదయ :
రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా,రా జేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ గణేష్ నగర్ లోని మండల పరిషత్ పాఠశాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తల్లిదండ్రులు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని,పోలియో మహమ్మారి లేని ఆరో గ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది,స్థానిక నాయకులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వెల్జాల్ లో ఇందిరమ్మ ఇంటి స్లాబ్ ప్రారంభించిన ఇంద్రమ్మ కమిటీ సభ్యులు

తలకొండపల్లి , నేటి శుభోదయ :
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఆదివారం పుల్జాల శివలీలా భర్త పేరు బాల్ చెన్నయ్య ఇంద్రమ్మ ఇంటి స్లాబ్ కు పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి,మాజీ ఎంపీటీసీ ఎం అంబాజీ ,అంజయ్య గౌడ్,నాయకులు ,తిరుమణి కృష్ణయ్య గౌడ్,లకు మల్ల మల్లేష్, వద్దె రాజు,వద్దె వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం మండలంలో వంద శాతం విజయవంతమైన పల్స్ పోలియో కార్యక్రమం!

తిరుమలాయపాలెం, నేటి శుభోదయ : మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలు, అనుబంధ గ్రామాల్లో ఆదివారం నిర్వహిం చిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతమైనది వైద్యా ధికారులు, సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయిలో విస్తృతంగా శ్రమించి లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.మండలంలోని ప్రధాన ఆరోగ్య కేంద్రాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి:సుబ్లేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC)మొత్తం బూత్‌లు: 23మొత్తం పోలింగ్ కేంద్రాలలో ఐదేళ్లలోపు పిల్లలు : 2,655 చుక్కలు వేయిం చుకున్నారు పాతర్లపాడు ఆరోగ్య కేంద్రంమొత్తం బూత్‌లు32 : 2998 మంది చిన్నారులు ఈరోజు చుక్కలు వేయించుకున్నారు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు ప్రతి ఒక్క బిడ్డకు పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకు న్నారు. వర్షాలు లేదా ఇతర ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులకు ముందస్తుగా అవగాహన కల్పించడం వల్లే ఈరోజు బూత్‌లన్నీ పిల్లలతో కళకళలాడాయి. నూటికి నూరు శాతం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, రాబోయే తరాలకు పోలియో రహిత సమాజాన్ని అందించడంలో తిరుమలాయపాలెం మండలం ఆదర్శంగా నిలిచింది ఈ కార్యక్రమం లో వైద్య విధాన పరిషత్ సూపర్నెంట్ కృప ఉషశ్రీ, సుబ్లేడు వైద్యురాలు డాక్టర్ వసుంధర, పాతర్లపాడు వైద్యులు అవినాష్ , ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ పి హెచ్ ఎన్ విజయ కుమారి, హెల్త్ సూపర్వైజర్స్ మాధవి కుమారి, మానస,ఏఎ నీఎంలు సుభద్ర, పార్వతి, ఉపేంద్ర ఆశాలత నాగేంద్ర స్వాతి సత్యవతి మాజీ సర్పంచ్ భూక్య వీరన్న, జల్లేపల్లి సర్పంచ్ అన్నపరెడ్డి రవి, జూపెడ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి ఎర్రగడ్డ సర్పంచ్ నల్లమల్ల కీర్తి నిరన్ కుమార్ బచ్చోడు సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ హస్నాబాద్ సర్పంచ్ కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి బీరోలు సర్పంచ్ గుమ్మడి దేవ బిక్షం మేడిదపల్లి సర్పంచ్ మోర అనిల్ రెడ్డి సోలిపురం సర్పంచ్ నునావత్ సమ్మక్క అశోక్ పిండిప్రోలు గ్రామ పంచాయతీ సర్పంచ్ కామల్ల సువార్త ఉపసర్పంచ్ చామకూరి రాజు, తిరుమలయపాలెం సర్పంచ్ ధారావత్ సుజాత హైదర్ సాయిపేట సర్పంచ్ సిమ్లా నాయక్ అన్ని గ్రామాల్లో అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని విజ యవంతం చేశారు.

భవన నిర్మాణ కార్మికులకు రాజేంద్రనగర్ మండల సిపిఐ బిఓసి తరఫున 50 మందికి లేబర్ కార్డులు అప్లై

రాజేంద్రనగర్, నేటి శుభోదయ : సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఏ ఆర్ దేవరాజ్ భవన్ లో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులను అప్లై చేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి సిపిఐ రాజేంద్రనగర్ కార్యదర్శి కన్యగారి నర్సింహ్మా రెడ్డి,సిపిఐ జిల్లా సమితి సభ్యులు జె ఆనంద్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి జె విజయ్ ఆనంద్ గౌడ్,ఏఐటీయూసీ రాజేంద్రనగర్ మండలం అధ్యక్షులు ఎండి సలీం,సిపిఐ కార్యాలయం కార్యదర్శి జి సత్యం,మండల కౌన్సిల్ సభ్యులు జె సదానంద గౌడ్,శ్రీరాములు,గం గారం దర్శనాల శ్రీనివాస్,ప్రభాకర్,మణెమ్మ మధు,భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ..భవన నిర్మాణ కార్మికులు రాజేంద్రన గర్ మండలంలో వివిధ లేబర్ అడ్డాలో లేబర్ కార్డు లేకుండా చాలా మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని భవన నిర్మాణ కార్మికులు అందరూ లేబర్ కార్డులు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మికులు ఎలా లబ్ధి పొందాలో వారు వివరించారు.భవన నిర్మాణం కార్మికులు లేబర్ అడ్డాలు మండలంలో రాజేంద్రనగర్ లేబర్ అడ్డా హైదర్గూడా లేబర్ అడ్డా చింతల్ మెట్ లేబర్ అడ్డా బుద్వేల్ లేబర్ అడ్డాల నుంచి భవన నిర్మాణ కార్మికులకు రాజేంద్రనగర్ మండల సిపిఐ బిఓసి తరఫున 50 మందికి లేబర్ కార్డులు అప్లై చేయడం జరిగింది.

జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు ఘన స్వాగతం పలికిన బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

రాజేంద్రనగర్, నేటి శుభోదయ : తెలంగాణలో మూడు రోజుల పర్యటనలో భాగంగా భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ఆదివారం రంగారెడ్డి జిల్లా బీజేపీ నూతన జిల్లా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేశారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కండువా కప్పి ఆత్మీయంగా స్వాగతం పలికారు.గతంలో ఢిల్లీలో జరిగిన భేటీని ఈ సందర్భంగా జ్ఞాపకం చేసుకుంటూ జాతీయ అధ్యక్షులతో ఆత్మీయంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు,జాతీయ ప్రధాన కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్,రాష్ట్ర సహ ఇన్‌చార్జ్ అభయ్ పాటిల్,రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ తివారి, శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి,వీరేందర్ గౌడ్,జిల్లా ఇన్‌చార్జ్ రఘునాథ్ రావు,డా.కాసం వెంకటేశ్వర్లు,బూర నర్సయ్య గౌడ్,జిల్లా అధ్యక్షుడు రాజు భూపాల్ గౌడ్,జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి,అందె బాబయ్య,రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్ తో పాటు పలువురు పార్టీ నాయ కులు, ప్రజాప్రతినిధులు, కార్య క ర్త లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మూడు రోజుల తెలంగాణ పర్యటన రాష్ట్ర రాజకీ యాల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు పార్టీ సంస్థాగత బలోపేతానికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు.బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేస్తూ,కాంగ్రెస్ పార్టీతో పాటు కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించే పార్టీల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ మరింత దూకుడుగా పనిచేస్తుందని పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లాలో పార్టీ విస్తర ణకు,కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపేందుకు ఈ పర్యటన ఎంతో కీలకమని అన్నారు.అనంతరం రంగారెడ్డి జిల్లా నూతన బీజేపీ కార్యాలయం నుంచే తెలంగాణ రాష్ట్రంలోని మరో ఎనిమిది జిల్లా పార్టీ కార్యాల యాలను జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు.ఈ కార్య క్రమానికి రంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరై జాతీయ అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు.

సిరికొండలో ఎస్సీ వర్గాలకు స్మశాన వాటిక కరువు.. మృతదేహాల అంత్యక్రియలకు తీవ్ర ఇబ్బందులు

నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ :
సిరికొండ మండల కేంద్రంలో నివసిస్తున్న ఎస్సీ వర్గాలకు చెందిన మాల, మాదిగ, గోసంగి కులాల ప్రజలు స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా సిరికొండ మండల అధ్యక్షుడు బందెల ధర్మపురి ఆవేదన వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో ఎవరైనా మరణిస్తే, మృతదేహాన్ని దహనం చేయడానికి సరైన స్మశాన స్థలం లేక పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇది సామాజికంగా ఎంతో బాధాకరమైన పరిస్థితి అని పేర్కొన్నారు.సంబంధిత అధికారులు, ప్రజాప్రతి నిధులు వెంటనే స్పందించి ఎస్సీ వర్గాలకు ప్రత్యేక స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించా లని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యను ఆలస్యం చేయకుండా పరిష్కరించి, ప్రజలకు గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు

ఛాత్రోన్ కీ గూంజ్"కార్యక్రమం నిర్వహించిన నిజామాబాద్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ

నిజామాబాద్, నేటి శుభోదయ :

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్న "ఛాత్రోన్ కీ గూంజ్" (Chhatron Ki Goonj) కార్యక్రమం కాకతీయ కాలేజ్ లో డిసిసి నిజామాబాద్ కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హాందాన్,రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్,నూడా చైర్మన్ కేశ వేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ....కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో దేశంలో విద్యార్థులు,యువత భవిష్యత్ ఆందోళనకర పరిస్థితిలో ఉందని చెప్పారు.దేశంలో విద్యార్థులు,నిరుద్యోగులతో కేంద్రంలోని బీజేపీ సర్కార్ చెలగాటం ఆడుతోందని అన్నారు.పేపర్ లీకేజీలతో విద్యార్థులను మోసం చేయడం,నిరుద్యోగులను మోసం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ..వారికి అండగా లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ....దేశ వ్యాప్తంగా విద్యార్థులు,యువతతో గొంతు కలిపి పోరాటానికి శ్రీకారం

చుట్టారు.విద్యార్థులు,నిరుద్యోగుల సమస్యలే ప్రధాన ఎజెండాగా విద్యార్థుల సమస్యలు,సూచనలు,అనుభవాలను నేరుగా తెలుసుకునేందుకు రాహుల్ గాంధీ విద్యార్థులు,నిరుద్యోగులను ప్రత్యక్షంగా కలుస్తున్నారు.కాంగ్రెస్‌తో చేయి కలిపి మీ గొంతు వినిపించండి..మీ కలలు దేశ భవిష్యత్తుకు ఎంతో అవసరం,మీ పోరాటమే దేశంలో విద్యా సంస్కరణలకు నాందిగా మారుతుందన్నారు. "ఛాత్రోం కీ గూంజ్"రాజకీయ కార్యక్రమం కాదనీ,దేశ యువత భవిష్యత్తు కోసం ప్రారంభమైన జాతీయ ఉద్యమనీ చెప్పారు.విద్యార్థి,యువత కలలను సాకారం చేస్తేనే భారత్ ప్రపంచ శక్తిగా ఎదుగుతుందని విశ్వసిస్తున్న కాంగ్రెస్ పార్టీ,దేశ యువతకు విద్య,ఉపాధి,సమాన అవకాశాలు అందించేందుకు నిత్యం పోరాడుతుందన్నారు.విద్య వ్యవస్థలో సంస్కరణలు చేపట్టడమే కాకుండా,యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగయ్యే వరకూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీతో అన్ని వర్గాలు కలిసిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,సీనియర్ నాయకులు జావీద్ అక్రమ్, ప్రీతం, ముస్తఫా, గోవర్ధన్, వహీద్ తదితరులు పాల్గొన్నారు

పల్స్ పోలియో ప్రారంభించిన రేపల్లెవాడ సర్పంచ్

ఏన్కూర్, నేటి శుభోదయ :

ఏన్కూరు మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామం లో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని రేపల్లెవాడ సర్పంచ్ అజ్మీర్ సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిండైన జీవితానికి రెండు చుక్కలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరభద్రం, ఏఎన్ఎం మాలోత్ నిర్మల, ఆశా కార్యకర్త సామ్రాజ్యం, అంగన్వాడి టీచర్ జ్యోతి, కుమారి ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాధవి నగర్‌లో ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, ప్రజలకు అవగాహన

: రావుల కోళ్ల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్

రాజేంద్రనగర్, నేటి శుభోదయ :

మాధవి నగర్‌లో నిర్వహించిన ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్ఏలు), సంబంధిత అధికారులు,స్థానిక నాయకులు పాల్గొని ప్రజలకు ఫారమ్‌ల నింపే విధానం,అవసరమైన వివరాలు, డాక్యుమెంట్లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్,ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్,బీఎల్ఏలు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ప్రజలకు సహకారం అందించారు.ఆదివారం సాయంత్రం 4:30 గంటల వరకు కొనసాగగా,మాధవి నగర్ కాలనీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్యుమరేషన్ ఫారమ్‌లు సేకరించి సూచనలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్ మాట్లాడుతూ..ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని అవసరమైన సమాచారాన్ని సక్రమంగా నమోదు చేయాలని కోరారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాలనీ సభ్యులు,అధికారులు,బీఎల్ఏలు,నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పర్వతాపూర్‌లో రూ.2 వేల కోట్ల విలువైన సాలార్జంగ్ కంచ భూములపై ట్యాంపరింగ్ ఆరోపణలు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, నేటి శుభోదయ : నేటి శుభోదయం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మా రిపోర్టర్ ఇచ్చిన సమాచారం మేరకు సర్వేనెంబర్ 1నుంచి 21 లేటెస్ట్ సర్వే నెంబర్లు పర్వతాపూర్ గ్రామం మేడిపల్లి మండల్ మేడ్చల్ మల్కాజ్గిరి డిస్టిక్ ఈ సర్వే నెంబర్లో 362.15 ఎకరాల సాలార్జంగ్ కంచ అంటే ఆ రోజుల్లో పశుగ్రాసానికి ఉపయోగించే భూమి ఆ భూమిని ప్రతి సంవత్సరం ఆక్షన్ ద్వారా తీసుకొని పశుగ్రాసాన్ని కోసుకొని వారు , అదే తరహాలో బుధిరాం సింగ్ అనే వ్యక్తి ఆక్షన్ అధికారి అయినటువంటి రహీం బక్షక్ ఆక్షన్ జరపగా దాని ద్వారా సాలార్జంగ్ కంచె తీసుకొని 1941 లో ఆక్షన్ బాకీ 825 రూపాయలు కట్ట లేక పోయినాడు బుధిరాం సింగ్ కు అప్పటి సాలార్జంగ్ కమిటీలోని అధికారి అయినటువంటి రహీమ్ బక్షక్ బుధిరాం సింగ్ ఇచ్చిన ఆక్షన్ ని క్యాన్సిల్ చేయడం జరిగింది వారు కాలం చేసిన తర్వాత వారి భార్య సాలార్జంగ్ అధికారిగా మై హ్యూజ బి నుంచి నోటీసు పంపించడం జరిగింది. సాలార్జంగ్ 02/03/1949 సంవత్సరం లో వారు కాలం చేయడం జరిగింది సాలార్జంగ్ కి సంబంధించిన ఆస్తులు అన్నీ కూడా సాలార్జంగ్ –3, బ్రతికున్నంత వరకు అమ్మడం జరగలేదు ఎటువంటి ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వటం జరగలేదు ఇనాం కూడా ఇవ్వటం జరగలేదు,కానీ 1944 లోనే ప్రభుత్వ రికార్డులు లో బుధిరాం సింగ్ పేరు చేర్చడం గమనార్హం! 1941లో 825 రూపాయలు కట్టలేని వ్యక్తి 1944లో సేత్వార్ లోకి ఏ విధంగా ఎక్కించడం జరిగింది సాలార్ జంగ్– 3 ,బ్రతికుండగా ఎవరికి 362.15 ఎకరాల భూమిని అమ్మ లేదు కానీ అప్పట్లో పర్వతాపూర్ గ్రామ సర్పంచ్ రాందాస్ గౌడ్ కనుసైగల్లో సాలార్జంగ్ కంచ భూములు యొక్క కాగితాలు ట్యాంపరింగ్ జరిగినాయి అనే అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. పర్వతాపూర్ గ్రామం 1 నుండి 29 సర్వే నెంబర్లు ఉన్నాయి కోర్ట్ ఆఫ్ వర్డ్స్ ఉన్న సాలార్జంగ్ కంచ భూమిని గట్ నెంబర్ ఉంటుంది కావున ఇది పూర్తిగా గతంలో సర్పంచిగా చేసినటువంటి రాందాస్ గౌడ్, బుధిరాం సింగ్ ఇద్దరు కలిసి ట్యాంపరింగ్ చేశారు అని అర్థం అవుతుంది ఆ సాలార్జంగ్ కంచ భూములు ఇప్పటి విలువ దాదాపుగా 2 వేల కోట్లు రూపాయల భూములను అక్కడ ఉన్నటువంటి రియల్ ఎస్టేట్ వ్యాపారులకి కట్టబెట్టే క్రమంలో డాక్యుమెంట్లు ట్యాంపరింగ్ చేసుకున్నారు అని తెలుస్తున్నది మా నేటి శుభోదయం నిజాల్ని వెలికి తీయడం కోసం మా టీము శ్రమించి వారి వారసుల దగ్గరికి వెళ్లి ఈ వివరాలన్నీ సేకరించి వారి దగ్గర ఉన్నటువంటి పత్రాలను చూసి దాని తర్వాతనే ధ్రువీకరించటం జరిగింది. ఇప్పుడు ఈ భూమి ప్రభుత్వం ప్రోపిటెడ్ లిస్టులో ఉంచింది. అయినా కొంతమంది కబ్జాదారులు ఆ భూమిని అన్యాక్రాంతం చేయటానికి రెవెన్యూ సిబ్బందితో కలిసి కాసులు ముట్టజెప్పి ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నించి నారు ఈ వ్యవహారంలో రీసెంట్ గా ఒక ప్రభుత్వ అధికారి సస్పెండ్ అవ్వటం కూడా జరిగింది. 2007 సక్సెషన్ సాలార్జంగ్ వారసులకు వచ్చింది 2011 సంవత్సరంలో CCLA ఒక ఆర్డర్ ఇవ్వడం జరిగింది ఆ ఆర్డర్ కాపీ కూడా వారి వారసుల దగ్గర చూడటం జరిగింది సాలార్జంగ్ 3,వారసులు అయినటువంటి సయ్యద్ అబ్దుల్ వాహబ్ గారు వారి తరపున జిపిఏ హోల్డర్స్ బొల్లం లక్ష్మణ్ , జితేందర్ రెడ్డి అడ్వకేట్ ఫైనల్ సూట్ రిజల్ట్ కోసం ఎదురు చూస్తూ ఉన్నారు కోర్ట్ ఆఫ్ వర్డ్స్ ఉన్నప్పుడు సాలార్జంగ్ ఆస్తులు సంబంధించి ఎటువంటి రిజిస్ట్రేషన్లు చెల్లుబాటు కావు ఆ పర్వతాపూర్ సర్వే నెంబర్లకు సాలార్జంగ్ కంచ సంబంధించిన సర్వేనెంబర్ భూములు మొత్తం కూడా ప్రొహిబిటెడ్ ల్యాండ్ లోనే ఉన్నది కాబట్టి ఎటువంటి రిజిస్ట్రేషన్లు చెల్లుబాటు కావు. ఈలోపు భూ బకాసురులు భూ కబ్జాదారులు ప్రభుత్వ అధికారులకు లంచాలు ఆశ చూపి వాటిని అన్యాక్రాంతం చేయాలని చూస్తున్నారు కాబట్టి ప్రభుత్వం వీటి మీద దృష్టి పెట్టి సాలార్జంగ్ కంచ భూములు పర్వతాపూర్ గ్రామం అసలైన సాలార్జంగ్ వారసులకి అప్పచెప్పాలి అని మా నేటి శుభోదయం తరపున కోరుకుంటున్నాం.

మదాసి కురువ / మదారి కురువ రాష్ట్ర జేఏసీ కమిటీ ఏర్పాటు

వనపర్తి, నేటి శుభోదయ :

తెలంగాణ రాష్ట్ర మదాసి కురువ / మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్‌నగర్‌లోని టీఎన్‌జీవో భవన్‌లో రాష్ట్రస్థాయి సమావేశం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశంలో మదాసి కురువ, మదారి కురువ సంక్షేమ సంఘాల నూతన రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.నూతన కార్యవర్గం వివరాలు:ఈ ప్రతిష్టాత్మక కమిటీకి రాష్ట్ర కన్వీనర్‌గా చిన్న మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రాష్ట్ర కో–కన్వీనర్లు

బంగారి పర్వతాలు, ఎంఎం సంతోష్, కురువ శ్రీనివాస్.గౌరవ అధ్యక్షుడు: దిబ్బన గంటి రంగన్న.గౌరవ సలహాదారులు: పెద్ద మల్లయ్య, వేణుగోపాల్, యాదయ్య, డాక్టర్ హనుమంతు, కేశ రామచంద్రయ్య.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

బండారి శ్రీనివాస్, కే. బోరింగ్ శ్రీనివాస్, తిక్కన్న, బింగి శివయ్య, కేకే నరసింహం, పి. అశోక్, ఉషానప్ప, బాలరాజు, దన్నాడ రాములు, పద్మ, సుజాత, హరీష్.ఐక్య పోరాటానికే ప్రాధాన్యం:ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. మదాసి కురువ / మదారి కురువ కులస్తులకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల (SC Certificates) సాధనే ఈ జేఏసీ యొక్క ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సుదీర్ఘ లక్ష్య సాధన కోసం రాష్ట్రంలోని అన్ని మదాసి కురువ–మదారి కురువ సంఘాలు, నాయకులు, కుల పెద్దలు, యువత, మరియు మహిళలు అందరూ ఒకే వేదికపైకి వచ్చి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు."హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా ఒత్తిడి తీసుకువస్తూ, పూర్తి సమన్వయంతో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తాం. ఈ పోరాటంలో రాష్ట్రంలోని ప్రతి మదాసి కురువ / మదారి కురువ కుటుంబం భాగస్వామ్యం కావాలి. ఐక్యతే మన విజయానికి బాట."

– రాష్ట్ర జేఏసీ నాయకత్వం

పోలియో అంతం.. మన లక్ష్యం!

తలకొండపల్లి, నేటి శుభోదయ : తలకొండపల్లి మండల కేంద్రంలోని (బస్సుస్టాండ్) లో పల్స్ పోలియో ప్రారంభించిన తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్. పోలియో భారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు.ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని డాక్టర్ స్నేహ,లత, ఏ ఎన్ ఎం సునీత లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0–5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి.పల్స్ పోలియో కార్యక్రమం అనేది మన దేశ ఆరోగ్య రంగంలో ఒక ఎంతో ముఖ్యమైన కార్యక్రమం.భారతదేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు ప్రభుత్వాలు కలిసికట్టుగా ఎన్నో ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాయి..ఈ కార్యక్రమం ద్వారా మనం చిన్నారులకు జీవితాంతం ఆరోగ్యాన్ని అందించగలుగుతాం.తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలంటే – ఈ రెండు చుక్కలు తప్పనిసరిగా వేయించాలి...మన పిల్లల పట్ల ఇది మన బాధ్యత మాత్రమే కాదు – ఒక సామాజిక బాధ్యత కూడా..ప్రభుత్వం మరియు ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమాన్ని ఎంతో విస్తృతంగా చేపడుతోంది.ప్రభుత్వ హాస్పిటల్స్, అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్స్, బస్ స్టేషన్లు, కాలనీలు ఇలా ప్రతి చోట కూడా పోలియో బూత్‌లు ఏర్పాటు చేశారు.పోలియోని పూర్తిగా నిర్మూలించాలంటే –మనం అందరం కలిసి పనిచేయాలి..ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది,ఆశా వర్కర్స్,తదితరులు పాల్గొన్నారు...

దారి తప్పుతున్న ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ నిధులు

ఖమ్మం, నేటి శుభోదయ : రాష్ట్రంలో ఎస్సి, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లుతున్నాయని దీనితో గిరిజనులు నష్టపోతున్నారని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా తెలిపారు. బడ్జెట్లో కేటాయింపులు జరుగుతున్న అవి ఖర్చు కావడం లేదని అంకెలు గణం –అమలు శూన్యం అన్న చందంగా తయారైందన్నారు. తెలంగాణ గిరిజన సమాఖ్య విస్తృత స్థాయి సమావేశం ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో బానోత్ రాంబాబు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మౌలానా మాట్లాడుతూ ప్రతి ఏడాది కోట్లాది రూపాయలు గిరిజనుల పేరుతో కేటాయింపులు జరుగుతున్నా నిధులు పక్కదారి పడుతుండడంతో గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి –నోచుకోవడం లేదన్నారు. గతంలో పోడు భూములకు సంబంధించి సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పట్టా అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని కానీ దశాబ్దాలుగా సాగు చేసిన భూములను సైతం గిరిజనుల వద్ద నుంచి లాక్కుంటున్నారని మౌలానా ఆరోపించారు. గిరజనులను అటవీ, రెవెన్యూ శాఖలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ప్రస్తుత కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పట్టా అందజేయాలని లేని పక్షంలో గిరిజనులను సమీకరించి పోరాటాలకు సిద్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందిర జలప్రభ పేరుతో పోడు భూముల్లో బోర్లు వేసి విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అవకాశం కల్పించారని ఇప్పుడు ఆ పథకం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదన్నారు. పాల్వంచలో జరుగుతున్న తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర మహాసభకు ఖమ్మం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను –తరలించాలని ఇందు కొరకు విస్తృత ప్రచారం నిర్వహించాలని మౌలానా సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు సైతం రైతు భరోసా వర్తింపజేయాలని, ఐటిడిఏ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థులకు ప్రత్యేక ఉపకార వేతనాలను ప్రకటించి ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా =బానోత్ రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు –అజ్మీర రామ్మూర్తి, జిల్లా కార్యదర్శి బానోత్ జగన్, బానోత్ రామ్మూర్తి, పాల్తియా శ్రీనివాస్, వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమంలో కేసీఆర్ పాలన స్వర్ణయుగం

ఖమ్మం, నేటి శుభోదయ : ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతాంగానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమంలో నాటి కేసీఆర్ పాలన స్వర్ణయుగం వంటిదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ పనులను ప్రారంభిస్తూ ప్రకృతిని దైవంగా భావించి భూమిని పూజించే సంప్రదాయం అని వర్ష ఋతువు ఆరంభమయ్యే జ్యేష్ఠ పౌర్ణమి నాడు భూమిని పూజించడమే గాక వ్యవసాయానికి ఆధారమైన పశుసంపద రోగాల బారిన పడకుండా పలు సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహిస్తారని పువ్వాడ అన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని అనాటి కేసీఆర్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని చెప్పారు. రైతు అభ్యున్నతే లక్ష్యంగా నాటి బీఆర్ఎస్ పాలన సాగిందని రైతుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఈ ఏరువాక పౌర్ణమి రైతుల జీవితాల్లో సిరిసంపదలు నింపాలని, ఎలాంటి విపత్తు తలెత్తకుండా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రతి రైతు కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆకాంక్షించారు.

అమ్మని ఒకసారి మా కాలనీకి రమ్మని చెప్పండి అని పి కార్తీక్ రెడ్డిని కోరిన బబుల్ రెడ్డి నగర్ మహిళలు

రాజేంద్రనగర్, నేటి శుభోదయ : కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ కాలనీలో ప్రజలు రాజేంద్రనగర్ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డిని ఘనంగా స్వాగతం పలికారు.కార్తిక్ రెడ్డి ఆప్యాయంగా అక్కడున్న మహిళలను అందర్నీ పేరు పెట్టి పిలుస్తూ అమ్మ బాగున్నారా అని పలకరించగా బదులుగా బాబుల్ రెడ్డి నగర్ కాలనీ మహిళలు మేము బాగున్నాము కానీ అమ్మ ఎలా ఉన్నారు.అమ్మని ఒకసారి మా కాలనీకి రమ్మని చెప్పండి అని పి కార్తీక్ రెడ్డికి బదులు ఇవ్వడం చూస్తుంటే దశాబ్దాలు దాటిన సబిత ఇంద్రారెడ్డి కుటుంబం పై ప్రజల గుండెల్లో చెరిగిపోని అభిమానం అలాగే ఉండిపోయింది.వెంకటేష్ ఆధ్వర్యంలో కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ కి చెందిన బన్నె శ్రీనివాస్ (ఉప్పల్ శ్రీను)కు కాటేదాన్ డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షులుగా పి కార్తీక్ రెడ్డి నియమించడం జరిగింది.నియామక పత్రాన్ని పి కార్తీక్ రెడ్డి కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ చేతుల మీదుగా నియమక పత్రాన్ని బన్నీ శ్రీనివాస్ (ఉప్పల్ శ్రీను)కు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అనంతరం కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ..అసలు ప్రభుత్వ అధికారులకు గానీ అసమర్థ కాంగ్రెస్ నాయకులు సివరేజ్ పైపులైన్ ఎక్కడ వెయ్యాలో ఎక్కడ వేయకూడదు తెలిక లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని మురికిపాలు చేస్తున్నారు ఎందుకంటే బాబుల్ రెడ్డి నగర్ కాలనీలో కింద వాటర్ పైప్ లైన్ ఉన్నదాన్ని తెలిసి కూడా సివరేజ్ లైన్ గురించి తొవ్విన స్థానంలోనే మళ్లీ రెడీ మిక్స్ కాంక్రీట్ నింపి చేతులు దులుపుకునే ప్రయత్నంలో ఉన్నారు పోచమ్మ గుడి వీధిలో ఎప్పుడు వర్షం వచ్చినా మోరి నిండిన 24/7 ఎప్పుడు కృష్ణ గోదావరి నదులు పరినట్లు మురికినీరుపారుతూనే ఉంటుంది అలాంటి వీధిలో బాగు చేయడం మరిచి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు కాటేదాన్ డివిజన్ లో వర్షాకాలంలోఎక్కడ చూసినా నోరు తెరుచుకుని ప్రమాదకరంగా ఉన్న మూతలేని మేనల్లుఉన్న కనీసం మేనళ్లపై మూతలు వేయడం చేతగాని నాయకులని ఎన్నుకోవడం మన కర్మ అని స్థానిక నాయకులపై మండిపడ్డారు ఇతర పార్టీ నాయకులను బెదిరించి లొంగదీసుకోవడం కంటే అభివృద్ధి పరిచ్చాల్సిన కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నర్సబయికుంట అభివృద్ధి పేరుమీద వచ్చిన నిధులు పందికొక్కుల మెక్కి ఇప్పుడు బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ గుడి వీధిలో బాగు చేయడం మరిచి ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే గారు బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ వీధిలో ప్రజలు పడుతున్న బాధను గుర్తించి అక్కడ జరగాల్సిన పనులపై దృష్టి పెట్టి అక్కడున్న పేద ప్రజలకు మురికి నీటి వరద రాకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి రమేష్ ముదిరాజ్ మైలార్దేపల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ లక్ష్మీ రాజ్ రాము యాదవ్ అక్కం రాఘవేంద్ర యాదవ్ రాజేష్ యాదవ్ ఆర్ కుమార్ కొంపల్లి జగదీష్ కార్తీక్ బొంబాయి రవి నరేష్ వెంకటరమణ సుగుణమ్మ ప్రసన్న పద్మ పుష్ప భాగ్యమ్మ బాలరాజు యాదవ్ భాస్కర్ ఆనంద్ మోహన్ రామస్వామి ప్రవీణ్ రాజు శ్రీకాంత్ నాని అనిల్ సింహాచలం నవీన్ సంతు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు,మహిళా నాయకురాలు,స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలంగాణలో బిజెపి రావడం ఖాయం

: బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్

రాజేంద్రనగర్, నేటి శుభోదయ : వచ్చే ఎన్నికలలో జరిగే మార్పుతో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రానున్నదని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్ లో రంగారెడ్డి జిల్లా బిజెపి నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రారావు,ఎంపీలు బండి సంజయ్,కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ఈటెల రాజేందర్,జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజభూపాల్ గౌడ్,బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్,నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు నితిన్ నబిన్ కు ఘన స్వాగతం పలికారు.కార్యాలయ ప్రారంభోత్సవ అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సంస్థాగత నిర్మాణానికి కేంద్ర నాయకత్వం ఇస్తున్న ప్రాధాన్యత నిదర్శనమని అన్నారు.ఈ పర్యటనతో కార్యకర్తల్లో మరింత ఉత్సాహం,ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో కచ్చితంగా డబల్ ఇంజన్ సర్కార్ వస్తుందని అన్నారు.అందుకు అనుగుణంగా రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు

ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి

ఖమ్మం, నేటి శుభోదయ : ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో 'వికసిత్ భారత్ @2047' లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో, నిస్వార్థ సేవతో పనిచేయాలని బీజేపీ జాతీయ సహ ఇన్‌చార్జి (తమిళనాడు, కర్ణాటక), మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నాంపల్లిలోని తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రధాని మోదీ ప్రతిష్టాత్మక కార్యక్రమం 'మన్ కీ బాత్' 135వ ఎపిసోడ్ వీక్షణ కార్యక్రమంలో ఆయన పార్టీ అగ్రనేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం, సేవాదృక్పథం, వినూత్న ఆవిష్కరణలు, సాంస్కృతిక వారసత్వం, దేశ నిర్మాణం తదితర అంశాల కలయికతో ప్రధాని మోదీ కొనసాగిస్తున్న మన్ కీ బాత్ కోట్లాది మంది భారతీయులకు నిరంతరం స్ఫూర్తినిస్తోందని కొనియాడారు. దృఢమైన, సంపన్నమైన, స్వావలంబనతో కూడిన నవ భారత నిర్మాణానికి ఈ స్ఫూర్తితోనే ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ రాష్ట్ర సహ ఇన్‌చార్జి అభయ్ పాటిల్ , రాజ్యసభ సభ్యురాలు రేఖా శర్మ, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.అనంతరం సంస్థాగత కార్యక్రమాలపై సమీక్షించేందుకు హైదరాబాద్‌కు విచ్చేసిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి నితిన్ నవీన్‌కు డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి సంప్రదాయబద్ధంగా శాలువా కప్పి, పూలగుచ్ఛం అందించి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కీలక పర్యటన రాష్ట్రంలో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేస్తుందని, అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ డైనమిక్ నాయకత్వంలో 'వికసిత్ తెలంగాణ – వికసిత్ భారత్' దార్శనికతతో నిరంతరం శ్రమిస్తున్న పార్టీ శ్రేణులకు నితిన్ నవీన్ మార్గదర్శకత్వం ఎంతగానో ఉపకరిస్తుందని సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆయన జరిపే సమావేశాలు సంస్థాగతంగా బీజేపీకి నూతన జవసత్వాలను అందిస్తాయని డాక్టర్ పొంగులేటి వెల్లడించారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620